






క్రైం వార్షిక సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ కిశోర్

సైబర్ నేరాలు పెరిగాయి..

- క్రైం రేటు తగ్గుముఖం
- 7437 ఎఫ్‌ఐఆర్‌ల నమోదు
- 282 మంది మృత్యువాత
- జిల్లా ఎస్పీ నరసింహకిశోర్

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సైబర్, చీటింగ్ నేరాలు మినహా క్రైమ్ రేటు దాదాపుగా తగ్గుముఖం పట్టిందని జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ అన్నారు.రాజమహేంద్రవరం జాంపేట పోలీస్ కల్యాణ మండపంలో సోమవారం జరిగిన సమావేశంలో 2023-24 ఏడాదికి సంబంధించి క్రైం వార్షిక నివేదికను సోమవారం వెల్లడించారు. చీటింగ్ కేసులు 2023లో 346 కేసులు నమోదు కాగా 2024లో 355 కేసులు నమోదయ్యాయి. ఇక్కడ 03 శాతం మేర పెరిగింది. సైబర్ నేరాల విషయానికి వస్తే 2023లో 120 కేసులు నమోదు కాగా 2024లో 140 కేసులు నమోద య్యాయి. ఇది గత యేడాదితో పోల్చితే 17శాతం మేర కేసులు పెరిగాయి. జిల్లాలో 2023 ఏడాదితో పోల్చితే ఎఫ్‌ఐఆర్‌ల నమోదు 0.8 శాతం తగ్గింది. గతేడాది 8079 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కాగా ఈ ఏడాది 7437 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు.పీజీఆర్‌ఎస్‌లో 1721 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. గతేడాది 1897 ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఏడాది 0.9 శాతం తగ్గింది. జిల్లాలో ఈ ఏడాది జరిగిన 789 రోడ్డులో ప్రమాదాల్లో 282 మంది మృతిచెందారు. 845 మంది గాయపడ్డారు.2023తో పోల్చితే రోడ్డు ప్రమాదాల సంఖ్య 18 శాతం తగ్గింది. జిల్లాలో అదృశ్యం కేసులు 641 నమోదు చేశారు. బాలురు 31 మంది, బాలికలు 145 మంది, మేజర్ వ్యక్తులు 207 మంది, మహిళలు 258 మంది ఉన్నారు. ఇందులో 544 కేసులు ఛేదించారు. 97 కేసులు ఛేదించాల్సి ఉంది. గతేడాది మిస్సింగ్ కేసుల్లో 60 మందిని ఈ ఏడాది కనుగొన్నారు. అక్రమ మద్యం కేసులు 469 నమోదు కాగా సారాయి కేసులు 415 నమోదు చేశారు. మద్యం కేసుల్లో 472 మందిని, సారాయి కేసులో 418 మందిని అరెస్టు చేశారు.ఈ ఏడాది 2013.276 లీటర్ల మద్యం, 14.980 లీటర్ల సారాయి స్వాధీనం చేసుకున్నారు. హత్యానేరాలు తగ్గుముఖం పట్టాయి. 2023లో 24 హత్యలు జరగ్గా 2024లో 23 హత్యలు జరిగాయి.జిల్లాలో 855 దొంగతనాల్లో రూ. 8,36,00,666 చోరీకి గురైంది. అయితే రూ.4,40,74,840 రికవరీ చేశారు. దోపిడీలు 30 శాతం తగ్గాయి. ఇంటి దొంగతనం కేసుల్లో 355 కేసులు ఛేదించారు. పగలు, రాత్రి పూట చోరీలు 16 శాతం తగ్గాయి.జిల్లాలో అత్యాచారాల కేసులు 890 నమోదయ్యాయి.2023లో 1032 కేసులు నమోదయ్యాయి.ఈ ఏడాది 14 శాతం మేర తగ్గాయి.ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు గతేడాది 101 నమోదు కాగా ఈ ఏడాది 101 నమోదయ్యాయి.ఈ కేసుల్లో ఇప్పటి వరకు 70 మందికి రూ41,85,000 పరిహారం ఇప్పించడం జరిగింది. జిల్లాలో మోటర్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన 86117 మందిపై కేసులు నమోదు చేశారు. వీటిలో హెల్మెట్ లేకుండా బైక్‌లు నడిపిన వారిపై 42,562 కేసులే అధికం..జిల్లాలో డయల్ 112కు ప్రాధాన్యత పెరిగింది. గతేడాది డయల్ 112కు 15,483 కాల్స్ రాగా ఈ ఏడాది 18210 కాల్స్ వచ్చాయి. కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మహిళ రక్షక్ టీమ్ జిల్లా వ్యాప్తంగా చాలా వేగంగా చైతన్యవంతం చేసింది. 6 బృందాలతో మహిళా రక్షక్ జిల్లాలో ఆపదలో ఉన్న మహిళలను రక్షిస్తుంది. మహిళా రక్షక్ టీమ్‌కు హెల్ప్ లైన్ నెంబరు 94932 06006 ద్వారా 50 ఫిర్యాదులు అందగా క్షణాలో చేరుకుని న్యాయం చేయగలిగారు.

ఈగల్‌తో గంజాయి కి చెక్

జిల్లాలో గతేడాది గంజాయి కేసులు 69 నమోదు కాగా 338 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 5269.797 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని 51 వాహనాలు సీజ్ చేశారు. 2024లో 65 కేసులు నమోదు కాగా 195 మందిని అరెస్టు చేసి 2836.634 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని 23 వాహనాలు సీజ్ చేశారు.రాష్ట్ర హోం శాఖ ఇటీవల ప్రవేశపెట్టిన ఈగల్ టీమ్ తో గంజాయి అక్రమ రవాణాకు చెక్ పెడుతున్నారు. ఒక సీఐ, ఒక ఎస్‌ఐ, ఆరుగురు కానిస్టేబుళ్లు ఒక బృందంగా పని చేస్తారు.రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు ఈ బృందాన్ని అమరావతి నుంచి రాష్ట్ర హోంశాఖ మోనటరింగ్ చేస్తుంది.

నేడే పింఛన్ల పంపిణీ

రాజమహేంద్రవరం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌దారులకు నూతన సంవత్సర కానుకగా ఒకరోజు ముందే అంటే మంగళవారమే పింఛన్ల అందజేస్తారని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లాలో 2,36,927 మందికి రూ.101 కోట్ల, 93లక్షల 56 వేలు పంపిణీ చేస్తారన్నారు. 9041 క్లస్టర్ ఏరియాలో 5158 మంది పీడీ వోలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పింఛనుదారులు గమనించాలన్నారు.

5

బూరుగుపూడిలో రేవ్ పార్టీ కలకలం
18 మంది అరెస్టు

ఆక్వా రైతులకు నాబార్డు రుణాలు
సీజీఎం గోపాల్

నలుగురు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

రాజమహేంద్రవరం రూరల్/సీతానగరం/బిక్కవోలు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పంచాయతీ నిధుల దుర్వినియోగం చేసిన వారి విషయంలో ఉపేక్షించే పరిస్థితి ఉండదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.పంచాయతీల పరిధిలో శానిటేషన్ నిర్వహణ,విధుల్లో అలసత్వం, పన్నుల వసూళ్లపై నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ, తదితర అంశాల ఆధారంగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. బిక్కవోలు మండలం తొస్సిపూడి పంచాయతీ కార్యదర్శి డి.విజయరాజు విధుల్లో అలసత్వంగా ఉండడంపై ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు విచారణ అనంతరం విజయరాజును సస్పెండ్ చేశారు. సీతానగరం మండలం రఘుదేవపురం (పూర్వపు కార్యదర్శి) కేఎస్.రాజశేఖర్‌ను నిధుల దుర్వినియోగంపై సస్పెండ్ చేశారు. పన్నుల మొత్తంలో దుర్వినియోగం చేయడంపై పొరుగు సేవల సిబ్బంది టి.లాల్‌కుమార్‌ను విధుల నుంచి తొలగించి, పంచాయతీ బిల్ కలెక్టర్ వై అర్జునుడును సస్పెండ్ చేశారు. కడియం మండలం దుళ్ల(ప్రస్తుతం చినకొండేపూడి) పంచాయతీ కార్యదర్శి బి.సరోజారాణి విధుల్లో నిర్లక్ష్యం కారణంగా సస్పెండ్ చేశారు. తాళ్ళపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఈఎస్ రామలక్ష్మి తప్పుడు జనన ధ్రువీకరణ జారీ చేయడంపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు విధుల నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. తొస్సిపూడి పంచాయితీ సెక్రటరీ డి.విజయరాజు స్థానంలో ఇన్‌చార్జిగా ఊలపల్లి గ్రేడ్ 5 పంచాయితీ కార్యదర్శి ఎం.వీరబాబును నియమించినట్టు బిక్కవోలు ఎంపీడీవో వి.శ్రీనివాస్ తెలిపారు.



సమస్యలు వింటున్న కలెక్టర్ ప్రశాంతి

కలెక్టరేట్‌లో పీజీఆర్‌ఎస్‌కు 120 అర్జీలు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్‌ఎస్‌లో వివిధ మండలాల నుంచి 120 అర్జీలు వచ్చాయి. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, డీఆర్‌వో టి.సీతారామమూర్తి ,సీపీవో అప్పలకొండ, డీఎల్‌డీవోలు పి.వీణాదేవి, శివారెడ్డిలతో కలిసి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి 65 , పీఆర్ 19, పురపాలక 14, ఇతర శాఖలకు చెందిన అర్జీలు 22 స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు పరిష్కారం లభిస్తుందన్నారు.

రివ్యూ ఆంధ్రజ్యోతి Review 2024



8 లో ఎక్కడున్నామో.. చూసుకో!

ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలిసినోడు గొప్పోడు.. దర్శకుడు త్రివిక్రమ్ అత్తారింటికిదారేది సినిమాలో రాసిన డైలాగ్ ఇది. ఈ ఏడాది ఆ డైలాగ్‌నే నిరూపించింది.. గతేడాది చంద్రబాబును జైలులో పరామర్శించి పొత్తు పెట్టుకుని తగ్గిన పవన్.. ఈ ఏడాది ఎన్నికల్లో నువ్వా నేనా అంటూ తలపడి.. కాచుకో జగన్ అంటూ శపథం చేసి మరీ గోదావరి జిల్లాల్లో వైసీపీని తుడిచిపెట్టేశారు.. కూటమిని విజయపతాకాన చేర్చారు.. పిఠాపురాన నెగ్గి డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఇక 2024 లో మిగిలింది కొన్ని గంటలే.. 2024 కలిపితే 8.. ఏ 8లో ఉన్నామో చూసుకునే సమయం వచ్చేసింది.. ఓటరు అనుకున్నది సాధించాడు.. కూటమిని గెలిపించాడు.. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే రెండు హామీలు నెరవేర్చింది. వైసీపీని జీరో చేసింది.. మద్యం పాలసీ మార్చింది.. ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టింది.. జిల్లా నలు దిక్కులా అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.ఒక్కసారి 12 నెలలు వెనక్కు వెళితే ఈ ఏడాది బాధకంటే ఆనందమే ఎక్కువ.. మరలిరాని క్షణాలు మననం చేసుకుందాం.. కొత్త ఏడాది 2025కి స్వాగతం చెబుదాం..

మరలిరాని క్షణాలు.. చెరిగిపోని జ్ఞాపకాలు

- చరిత్ర పుటల్లో 2024
- ఓటు విలువ చాటిన ఏడాది
- కూటమి విజయఢంకా
- శపథం చేసి గెలిచిన పవన్
- జిల్లాలో వైసీపీ జీరో
- మూడు మంత్రి పదవులు
- తుఫాన్‌లు.. విషాదాలు
- ఏడాదికి మిగిలింది గంటలే

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

కరిగిపోయే కాలంలో మిగిలిపోయే జ్ఞాప కాలు ఎన్నో ఉంటాయి. అందులో కొన్ని సంతోషాన్నిస్తే..మరికొన్ని విషాదాన్ని నింపుతాయి.. మరికొన్ని మనసును పిండేస్తే..ఇంకొన్ని భయాందోళనలకు గురిచేస్తాయి. ఇవన్నీ ఒక్క ఏడాదిలోనే చోటు చేసుకుంటే అదే 2024. మరికొన్ని గంటల్లో చరిత్ర పుటల్లో కలిసి పోనున్న 2024 ఏడాది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు ఉగాది పచ్చడిలా అన్ని రకాల భావోద్వేగాలను పంచింది.ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తోన్న ప్రజాకంటక పాలనకు చరమగీతం పలికి తూర్పు గోదావరి జిల్లా ప్రజలను సంబరాలు చేసుకునేలా చేసిందీ ఏడాది.పిల్లాపాపలతో ప్రతి ఒక్కరూ రోడ్డెక్కి కూటమి విజయాన్ని తమ విజయంగా పండుగ చేసు కున్న ఈ ఏడాదిగా ప్రతి ఒక్కరిలో తీపి జ్ఞాపకాలు పంచింది. అటు అవ్వాతాతలకు పింఛన్ పెరిగి మోముపై చిరునవ్వులు పూయించగా, ఉచిత గ్యాస్ సిలిండర్ చేతికి అందడంతో పేద,మధ్య తరగతి ప్రజల్లో ఆనందాలు మిన్న ంటాయి.అటు ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో వర్షాలు, గోదా వరి,ఏలేరు వరదలతో ఉమ్మడి జిల్లా చిగురు టాకులా వణికి పోయింది.దారి తప్పిన పులులు రాజమహేంద్రవరం,ప్రత్తిపాడులో సంచరిస్తూ కొన్ని వారాలను జనాలను బెంబేలెత్తించింది ఈ ఏడాది లోనే.అటు సీజ్ ద షిప్ అన్న పవన్ వ్యాఖ్యలతో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పేరు మార్మోగి పోయింది. అదే సమయంలో సంచలనాత్మ కమైన వరుస హత్యలు,రక్తపుటేరులు పారిం చిన రోడ్డు ప్రమాదాలు.. జేబులు గుల్ల చేసే సిన సైబర్ నేరాలు ఉమ్మడి జిల్లాను కలవర పెట్టా యి. అటు అఖండ గోదావరికి ఇన్నేళ్లకు రూ.100 కోట్లు మంజూరై హేవలాక్ వంతెన రూపు మార్పు కోబోతుండడం, శుచి, శుభ్రతలో అన్నవరం ప్రసాదానికి జాతీయస్థాయిలో గుర్తింపు రావడం అందరినీ ఆనందపరిచాయి.



6 కాకెత్తిన కాకినాడ

ఈ ఏడాదిలో ఒకే ఒక్క మాట ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కాకినాడ పేరు మార్మోగేలా చేసింది. అదే స్టెల్లా నౌక.బియ్యం లోడింగ్ కోసం వచ్చిన నౌకలో రేషన్ బియ్యం పట్టుబడడంతో డిప్యూటీ సీఎం పవన్ కాకినాడకు వచ్చి సీజ్ ద షిప్ అన్నారు.ఈ డైలాగ్ విపరీతంగా వైరల్ అయింది.దీనికి తగ్గట్టుగా కాకినాడ పోర్టు చరిత్రలో ఎప్పుడలేని విధంగా ఏకంగా 50 రోజులకు పైనే షిప్ నిలిచిపోవడం రాష్ట్ర వ్యాప్తంగా కాకినాడ పేరును మార్మోగేలా చేసింది. అటు రేషన్ బియ్యం స్మగ్లింగ్ వ్యవ హారంలోను కాకినాడ పోర్టు పేరు మోతె క్కింది.ఇక్కడి నుంచి విదేశాలకు తరలి పోయిన పేదల బియ్యం అంశం కొన్ని వారాలపాటు చర్చనీయాంశంగా మారింది.కాకినాడ సీపోర్టులో వాటాలను వైసీపీ నాయకులు గన్ పెట్టి బెదిరించి రాయించేసుకు న్నారన్న కేవీరావు ఫిర్యాదుతో మరోసారి తూర్పుగోదావరి జిల్లా పేరు చర్చనీయాంశం అయ్యేలా చేసింది.

1 ఎంత సంతోషమో..



వైసీపీ ఐదేళ్ల పాలనకు విముక్తి కలిగించి ఉమ్మడి జిల్లా ప్రజలకు సాంత్వన చేకూర్చి సంతోషాన్ని మిగి ల్చిన ఏడాదిగా 2024 అందరికీ గుర్తుండి పోనుంది.పన్నుల వాత..ఛార్జీల మోత.. సోషల్ మీడియా పేరుతో అరెస్టులు.. ప్రజల వారసత్వ ఆస్తులు లాగేసుకునేలా లాండ్ టైట్లింగ్ యాక్ట్‌లతో ఉమ్మడి జిల్లా ప్రజలకు వైసీపీ కం టిపై కునుకు లేకుండా చేసింది. ఈ ప్రజాకంటక పాలనకు ఈ ఏడాది మేలో వచ్చిన అసెంబ్లీ ఫలితాలతో ఒక్కసారిగా ప్రజల్లో ఆనందం కట్టలు తెచ్చేకునేలా చేసింది. ఇన్నేళ్ల నరక యాతనకు ముగింపు పలికిందన్న సంతోషం ఉమ్మడి జిల్లాలో పెల్లుబికింది. మొత్తం అన్ని అసెంబ్లీ సీట్లలో వైసీపీ ఓడిపోవడంతో జిల్లాలో సంబరాలు మిన్నంటా యి. అటు కూటమి ప్రభుత్వం రాగానే ఎప్పుడూ లేని విధంగా వరుస నామినేటెడ్ పదవుల పందేరంతో ఉమ్మడి జిల్లాలో మూడు పార్టీల నేతలు,కార్యకర్తల్లో సంతోషం తొణికిసలాడింది. దాదాపు అన్ని నియోజకవర్గాలకు పదవులు దక్కడంతో నేతలు సంబరాలు చేసుకున్నారు.

2 అభివృద్ధి దిశగా..

అఖండ గోదావరి ప్రాజెక్టు కింద దాదాపుగా రూ.100 కోట్లు రాజమహేం ద్రవరానికి నిధులు మంజూరవడం గోదావరి వాసులను పులకరింపచేసింది. గోదావరిపై ఉన్న హేవ్‌లాక్ వంతెన ఆధునికీకరణకు అడుగులు పడడంతో పర్యాటక ప్రియులకు సంతోషం పం చింది.అన్నవరం ప్రసాదానికి జాతీయస్థాయిలో మరో సారి గుర్తింపు లభించిందీ ఈ ఏడాదిలోనే. సుచి,శుభ్రతలో భారత ఆహార ప్రమాణాల సంస్థ గుర్తింపు ఇవ్వడం భక్తులను ఆనందపరిచింది.

3 పింఛన్..పెంచెన్..

ఒక్కసారిగా పింఛన్ డబ్బులు పెరగ డంతో ఆయా వర్గాలు సంబరాలు చేసుకున్నాయి. సూపర్‌సిక్స్ పథకం అమల్లో భాగంగా దీపావళికి ఉచితగ్యాస్ సిలిండర్‌ను కూటమి ప్రభుత్వం అం దించడంతో మహిళల్లో ఆనం దం వెల్లివిరిసింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రాతిపదికన వచ్చే ఏడాది ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేయడానికి ప్రభుత్వం అడుగులు వేస్తున్న విషయం తేల డంతో మహిళల ఆనందానికి అంతు లేకుండా పోయింది. మరోపక్క మద్యం దుకాణాలు బడా వ్యాపారుల చేతుల్లోనే ఉంటాయన్న నానుడికి చరమగీతం పాడి కూటమి ప్రభుత్వం లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాలను కేటాయించడంతో ఉమ్మడి జిల్లాలో అతి సామాన్యులు, పేదలకు జాక్‌పాట్ తగిలింది.



7 వావ్ అనిపించేలా

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను అనేక మంది దేశరాజధాని ఢిల్లీకి వివిధ పనులపై వెళతారు.కానీ జిల్లా నుంచి నేరుగా విమానం లేదు. కానీ 2024 ఏడాది జిల్లావాసులకు ఆ లోటు తీర్చే సింది. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా ఢిల్లీకి ఇండిగో డిసెంబర్ నుంచి సర్వీ సులు ప్రారంభించింది. ఒకరకంగా జిల్లా ప్రజలకు ఇది తీపికబురు. అటు కాకినాడలో కొత్త ఎయిర్ పోర్టు, తుని-అన్నవరం మధ్య ఎయిర్‌పోర్టు లేదా ఎయిర్ స్ట్రిప్ నిర్మాణం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో సర్వత్రా విమాన ప్రయాణి కులకు కిక్ ఇచ్చి వావ్ అనిపించింది. కాకినాడలో డిసెంబర్‌లో నకిలీ పిస్టల్‌ను గురిపెట్టి ఓ జ్యూయలరీ దుకా ణంలో బంగారం చోరీ చేసి పారిపోతున్న నింది తుడిని పోలీసులు సినిమా ఫక్కీలో ఛేజ్ చేసి పట్టుకుని వావ్ అనిపించుకున్నారు.అన్నవరం లోను ఇలాగే బంగారంతో పారిపోతున్న ఓ నిందితుడిని స్థానికులు వెంబడించి పట్టుకున్నారు.





4 జీవితాల్లో పెను తుఫాన్

ఈ ఏడాది ఉమ్మడి జిల్లాకు సంతోషంతోపాటు దుఃఖాన్ని పంచింది. ప్రధానంగా ఎడతెరిపి లేని వర్షాలు, తుపాన్‌లు ప్రజలను నానా ఇబ్బందులు పెట్టాయి. ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలు, గోదావరి, ఏలేరు వరదలైతే వారాల తరబడి ప్రజలను బెంబేలెత్తించాయి.ఒక్క ఏలేరు వరద ధాటికే రూ.172 కోట్ల నష్టం వాటిల్లినట్టు లెక్కగట్టారు. కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు మరణం ఎందరినో కలచివేసి విషాదంలోకి నెట్టింది.

5 ఎంత విషాదమో..

ఈ ఏడాది సంచలనాత్మక హత్యలు, ఇతర నేరాలు, రోడ్డుప్రమాదాలు, సైబర్ నేరాలు ఉమ్మడి జిల్లాలో ఎంతో విషాదం నింపాయి.ప్రధానంగా దీపావళి రోజు కాజులూరు మండలం శల పాక లో చోటుచేసుకున్న మూడు హత్యలు ఉమ్మడి జిల్లాను ఉలిక్కిపడేలా చేశాయి.ఆ తర్వాత డిసె ంబరులో సామర్లకోట మండలం వేట్ల పాలెంలో మూడు హత్యలు మళ్లీ భయ పెట్టా యి.ఈ రెండు నేరాల్లోను కత్తులు, గునపా లతో ప్రత్య ర్థులను పొడిచి చంపిన తీరు ప్రత్యర్థులు నేర స్వభావాన్ని చూపింది. రాజమ హేంద్రవరం సమీపంలో రేవ్‌పార్టీ వ్యవహారం బయటపడ డంతో అంతా ఉలిక్కిపడ్డారు. మారే డు మిల్లిలో విహారయాత్రకు వచ్చి జలపాతంలో ఏలూరుకు చెందిన ముగ్గురు వైద్యవిద్యార్థినులు గల్లంతై ఆ తర్వాత చనిపోవడం తీవ్ర విషాదం నింపింది. వివిధ రోడ్డు ప్రమాదాల్లో ఉమ్మడి తూర్పుగోదా వరి జిల్లాలో సుమారు 800 వరకూ మృత్యువాత పడడం ఆయా కుటుంబాల్లో వేదన మిగిల్చింది.

ఏ నెలలో ఏం జరిగిందంటే..

జనవరి 6: దివాన్‌చెరువు గైట్ క్యాంపస్‌లో రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.జనవరి 25: ఉమ్మడి తూర్పు జిల్లాలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పర్యటించి చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మరణించిన కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. జనవరి 30:రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరులో టీడీపీ అధినేత చంద్రబాబు రా..కదలిరా సభనిర్వహించారు.లక్షలాది జనం తరలివచ్చారు.

ఫిబ్రవరి 12: అల్లూరి జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం సమీపంలోని సీతపల్లి వాగులో పడి రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు.ఫిబ్రవరి 27: ప్రత్తిపాడు సమీపంలో పాదాలమ్మ గుడివద్ద లారీడ్రైవర్లపై ఆర్టీసీ బస్సు దూసుకెళ్లింది. నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు.

మార్చి 12:ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరారు.మార్చి 25:కాకినాడ సాగరతీరంలో ఇండో-యుఎస్‌ఏ నావికాదళ విన్యాసాలు జరిగాయి. మార్చి 30: పిఠాపురంలో జనసేన అధినేత పవన్ తొలిరోజు ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు.

ఏప్రిల్4: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో విజయవంతంగా ప్రజాగళం సభ నిర్వహించిన టీడీపీ అధినేత చంద్రబాబు.. ఏప్రిల్ 11: అమలాపురం,పి.గన్నవరంల్లో చంద్రబాబు,పవన్ పర్యటన ఏప్రిల్ 19:వాడపల్లి వెంకన్న కల్యాణం.

మే 7: రాజమహేంద్రవరంలో టీడీపీ, బీజేపీ, జనసేన సభ.. హాజరైన మోదీ, పవన్, లోకేశ్. మే 13: ఓటెత్తిన జనం.. కోనసీమలో 82.61 శాతం, కాకినాడలో 74.24,తూర్పున 79.43 శాతం పోలింగ్.మే 14:మే 21: కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందారు.మే 28:అనారోగ్యంతో సంపర మాజీ ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లిఅబ్బాయిరెడ్డి మృతి చెందారు.

జూన్ 4: కూటమిదే విజయం. గోదారి ఓట్ల వరదలో ఫ్యాన్ గల్లంతు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉమ్మడి తూ.గో.జిల్లాలో 22 సీట్లలో వైసీపీ ఘోర పరాజయం.జూన్ 12: మూడు జిల్లాలకు ముగ్గురు మంత్రులు..డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్, కేబినెట్‌లో దుర్గేష్, సుభాష్‌లకు చోటు . జూన్ 20: ప్రొటెం స్పీకర్‌గా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరికి అసెంబ్లీలోగౌరవం కల్పించారు.

జూలై 1: కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పెంచిన పింఛన్లను పిఠాపురంలో ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్. జూలై 3: పిఠాపురంలో భూమి కొన్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

ఆగస్టు 5: కొవ్వూరు మండలం కుమారదేవంలో నూట 150ఏళ్ల చరిత్ర కలిగిన సినిమా చెట్టు కూలింది.ఆగస్టు 16: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్నక్యాంటీన్లు పునఃప్రారంభం

సెప్టెంబరు 5: వరదలతో ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక...కోనసీమకు వరద ముప్పు..పంపా రిజర్వాయర్‌కు పోటెత్తిన వరద. సెప్టెంబరు 8:రాజమహేంద్రవరం రిజర్వు ఫారెస్టులో చిరుత సంచారం.సెప్టెంబరు 11 : ఏలేరు వరద ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

అక్టోబరు 19: జనసేనలో చేరిన ముద్రగడ పద్మనాభం కుమార్తె బార్లపూడి క్రాంతి. అక్టోబరు 22: ఆర్థిక ఇబ్బందులతో కోనసీమ జిల్లా అంబాజీపేటలో దంపతుల ఆత్మహత్య.

నవంబరు 1: ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉచిత గ్యాస్ బుకింగ్ ప్రారంభం. కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాకలో ముగ్గురు దారుణ హత్య.నవంబరు 9:రుడా చైర్మన్‌గా బీవీఆర్ చౌదరి..రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్‌గా కుడుపూడి సత్తిబాబు.నవంబరు 12: వైసీపీకి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీవ్‌కృష్ణ రాజీనామా.

డిసెంబరు 4: విలీన మండలాల్లో స్వల్ప భూప్రకంపనలతో బెంబేలెత్తిన ప్రజలు.డిసెంబరు 4: సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా ఉన్న పెందుర్తి వెంకటేశ్‌కి తొలిసారి క్యాబినెట్ హోదా కల్పించారు.డిసెంబరు 9: ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పీడీఎఫ్ అభ్యర్థి గోపిమూర్తి గెలుపు డిసెంబరు 12: రాజమహేంద్రవరం నుంచి ఢిల్లీకి విమానం సర్వీసులు..



8 భయపెట్టిన పులులు..

ఈ ఏడాది పులుల సంచారం ఉమ్మడి జిల్లా ప్రజలకు కంటిపైకునుకు లేకుండా చేశాయి. సెప్టెంబరులో రాజమహేంద్రవరం దివాన్‌చెరువు సమీపంలో పులి అడుగు జాడలు రాజమ హేంద్ర వరం వాసులను బెంబేలెత్తించాయి. కొన్ని వారాల పాటు పులి సంచారం ప్రజలను పరు గులు తీయించింది. బయటకు వస్తే ఏమవు తుందోననే భయంతో బిక్కుబిక్కుమన్నారు. ఆ పులి ఏమైందో తెలియదు కానీ..ఆ తర్వాత డిసెంబరులో ప్రత్తిపాడులో పులి సంచారం ప్రచారం జిల్లాను వణికించింది.



కొట్లాటకు సై కోడి రెడీ



గండేపల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి వస్తుందంటే కొత్త అల్లుళ్లతో గ్రామాలన్నీ సందడిగా మారతాయి. ముఖ్యంగా కోడిపందేలు అంటే ఎప్పటినుంచో సంప్రదాయంగా మారుతున్న క్రీడ ఇది. నాటుకోళ్ల ఫారాల వ్యాపారుల కూడా సంవత్సరానికి ఒకసారి కాసులు కురిపించే వ్యాపారమిది. ప్రస్తుతం సంక్రాంతి కూడా దగ్గరపడింది. ఇంకా నెలరోజుల్లో సంక్రాంతి ఉంది. దీంతో నాటుకోళ్ల నిర్వాహకులు ఇప్పటినుంచే సొమ్ములు చేసుకోవడం మొదలు పెట్టారు. సంక్రాంతి సమయానికి ముందే ఈ కోళ్ల విక్రయాలు చేసి సొమ్ములు చేసుకుంటారు. అధిక లాభాలు పొందుతారు. ఈ నెలరోజుల కాలంలోనే అధిక లాభాలు వస్తాయి. పుంజులకు పందెం రాయుళ్లు శిక్షణ ఇచ్చే పనిలో పడ్డారు. పుంజులకు గంట్లు, పచ్చి ఉల్లిపాయ ముక్కలు, మేకమాంసం పెడుతున్నారు. వాటికి చెరువుల్లో ఈత కొట్టిస్తూ శిక్షణ ఇస్తున్నారు. పందెంలో మన పుంజే గెలవాలనే తాపత్రాయంతో పుంజులను మేపుతున్నారు. కోడి పుంజుల్లో నెమలి, పచ్చకాకిలకు మంచి డిమాండ్ పలుకుతోంది. ఇప్పటికే కోళ్ల ఫారాలనుంచి ఏపీ, తెలంగాణకు సంబంధించిన పందెంరాయుళ్ల పుంజులను లక్షల్లో కొనుగోలు చేసినట్లు పలువురు ఫారం నిర్వాహకులు చెపుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 300కిపైగా నాటుకోళ్ల ఫారాలు ఉన్నాయి. సంక్రాంతి పండుగ మూడురోజులు సంప్రదాయబద్ధంగా పందేలు నిర్వహిస్తారు. పందెంలో గెలిచిన కోస మాంసానికి మంచి డిమాండ్ పలుకుతుంది. దీంతో ఈ ఏడాది పందేలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

- సంక్రాంతి పందాలకు పుంజులు సిద్ధం
- ఫారాల నిర్వాహకులకు కాసులే.. కాసులు
- కోడిపుంజులు కొంటున్న పందెం రాయుళ్లు
- రూ.లక్షల్లో అమ్ముడవుతున్న పందెం పుంజులు
- ఉమ్మడి జిల్లాలో 300కి పైగా నాటుకోళ్ల ఫారాలు
- ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న పుంజులు
- అధిక లాభాలు పొందుతున్న వ్యాపారులు



పందెం పుంజులకు డిమాండ్

సంక్రాంతి దగ్గర పడడంతో నాటుకోళ్ల ఫారాల్లో ఉన్న పందెం పుంజులకు మంచి గిరాకీ ఉంది. రూ.25వేల నుంచి రూ.లక్ష వరకు పుంజుల ధర పలుకుతోంది. నాటుకోళ్ల ఫారం నిర్వాహకులు కోడిపుంజుల విక్రయాలు చేపడుతున్నారు. నెమలి రూ.40వేలు, పచ్చకాకి రూ.50వేలు, కాకిడేగ రూ.35వేలు, చేదువ రూ.50వేలు, కోడిడేగ రూ.25వేలు, రసంగి రూ.50వేలు, నల్లడేగ రూ.60వేలకు పైగా ధరలు పలుకుతున్నాయి. పుంజు రకాన్ని బట్టి పందెరాయుళ్ల కొనుగోలు చేస్తున్నారు. దీంతో పందెం పుంజులు మేపే నిర్వాహకులకు కాసులు కురిపిస్తున్నాయి.

మెట్టలో పందాలకు క్రేజ్





- ఇతర రాష్ట్రాల నుంచి పందెంరాయుళ్ల రాక
- ట్రయల్ పందేలు నిర్వహిస్తున్న నిర్వాహకులు
- సిద్ధమవుతున్న బరులు
- రూ.లక్షల్లో పందాలు?

సామర్లకోట/జగ్గంపేట, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలోని మెట్టప్రాంతంలో కోడిపుంజులు పందేలకు సిద్ధమవుతున్నాయి. ఇక్కడ జరిగే కోడి పందేలు చూసేందుకు తెలంగాణ, తమినాడు, ఒడిశా రాష్ట్రాలనుంచి జనం తరలివస్తుంటారు. రూ.లక్షల్లో పందేలు కూడా పడుతుంటారు. గతేడాది మూడురోజులకు కలిపి ఈ ఒక్క ప్రాంతంలోనే రూ.6కోట్ల పందేలు జరిగాయని చెప్తుంటారు. వచ్చే ఏడాది సంక్రాంతి సమయంలో జరిగే కోడిపందేలకు మెట్టప్రాంతంలోని జగ్గంపేట, ప్రత్తిపాడు, పిఠాపురం, పెద్దాపురం, తుని నియోజకర్గాలతోపాటు కాకినాడ, సామర్లకోట ల్లోను ఇప్పటికే బరులను సిద్ధం చేశారు. సవల, కొక్కిరాయి. రసంగి, సేతువ జాతి కోడిపుంజులకు డిమాండ్ బాగా ఉంది. కొందరు ఇప్పటికే వాటిని పెంపకం దారులనుంచి కొనుగోలు చేసి ట్రయల్ పందేలు నిర్వహిస్తున్నారు.



అద్దెకు ఈ-స్కూటర్లు

- స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళిక
- కాకినాడ నగరంలో పది సెంటర్లలో ఏర్పాటు
- పొల్యూషన్, ట్రాఫిక్ నియంత్రణే లక్ష్యం

ఆంధ్రజ్యోతి/కార్పొరేషన్ (కాకినాడ): నగరంలో రోజురోజుకు పెరుగుతున్న పొల్యూషన్, ట్రాఫిక్ జామ్, వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని అధికారులు అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాకినాడ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ-స్కూటర్లను రోజువారీ అవసరాలకు అద్దెప్రాతిపదికన నడిపేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అందుకుగాను ఇప్పటికే 13 ఈ స్కూటర్లను భువనేశ్వర్ నుంచి దిగుమతి చేశారు. ఈ ప్రాజెక్టును ప్రజల ఎంతవరకు సద్వినియోగం చేసుకుంటారనే దానిపై ప్రజాభిప్రాయ సేకరణకు కాకినాడ నగరంలోని ప్రధాన జంక్షన్‌లో ఇప్పటికే డెమో నిర్వహించి ప్రజల దగ్గర నుంచి అభిప్రాయాలు సేకరించారు.

గతంలో నగరంలో ఎక్కడికైనా వెళ్లాలంటే రిక్షాలపై ప్రయాణించేవారు. తర్వాతకాలంలో వాటి స్థానంలో సిటీ బస్సులను ఆశ్రయించేవారు. ఆ తర్వాత ఆటోల రాకతో సిటీ బస్సులు కూడా కనుమరుగయ్యాయి. దీంతో నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో అదే స్థాయిలో పొల్యూషన్ కూడా పెరుగుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు పొల్యూషన్, ట్రాఫిక్ నియంత్రించేందుకు ఈ-స్కూటర్లను అద్దెప్రాతిపదికన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరికి ఏ అవసరమున్నా వాటిని రోజువారీ, నెలవారీ అద్దెకి తీసుకుని వాటిని ఉపయోగించుకోవచ్చని చెప్తున్నారు. ఇవి పూర్తిగా జీపీఎస్ కంట్రోల్‌లో ఉంటాయని, మనం ఎక్కడికి వెళ్లినా నిర్వాహకులకు తెలుస్తుందని, వాటిని దొంగిలించాలనుకున్నా నిర్వాహకులు ఈ బైకులను నియంత్రించగలరు. ఈ విధానం ఇప్పటికే బెంగుళూరు, చెన్నై వంటి ముఖ్య పట్టణాల్లో ఎక్కువగా స్విగ్గీ, జొమోటో వంటి డోర్ డెలివరీలకు నెలవారీ అద్దె ప్రాతిపదికన ఉపయోగిస్తున్నారు. నగరంలోని శివార్లలో ఉండే కళాశాలలకు, ఇతర అవసరాలకు వెళ్లాలంటే ఆటోలే దిక్కు. దీంతో అనేకమంది చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో అమ్మాయిలకైతే మరీ సమస్యగా ఉంటోంది. పోని చిన్నపాటి బైక్ ఏదైనా కొందామంటే ఖర్చుతో కూడుకున్న పని. వీటన్నింటికీ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ఈ-బైక్‌ల ద్వారా పరిష్కారం చూపిస్తోంది.



ఫీచర్లు, రేంజ్..

ఈ-స్కూటర్‌ను రోజువారీగా 100 కిలోమీటర్ల కంటే ఎక్కువ పరిధి వరకు వినియోగించవచ్చు. సుదీర్ఘ ప్రయాణాల సమయంలో రైడర్ల సౌకర్యం, భద్రత కోసం ఈ-బైక్ ఎర్గోనామిక్స్‌ను కలిగి ఉంటుంది. స్లో స్పీడ్ ఎలక్ట్రిక్ వాహనం. దీని గరిష్ఠ వేగం గంటకు 25కిలోమీటర్లు. ఇందులో యాంటీ వాండలిజం, యాంటీథెఫ్ట్, కీలెస్ స్టార్ట్, జీపీఎస్ ట్రాకింగ్, బ్యాటరీ మెకానిజం వంటి ఫీచర్లు ఉన్నాయి.

బైక్‌ల ట్రయల్ లాంచ్

కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అద్దె ప్రాతిపదికన ఈ బైక్ సేవను ప్లాన్ చేసింది. ముందుగా ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఈ సేవలు నగరవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి కాగా నగరంలో సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. దీనికిగాను నిర్వాహకులనుంచి టెండర్లు పిలిచ్చి కొత్త సంవత్సరంలో ఈ-బైక్‌లు అందుబాటులోకి తీసుకురానున్నారు.

ధ్రువపత్రాలు అవసరం

వాహనం కావాలనుకున్న వారు అధికారులు ఏర్పాటు చేసిన ఆయా సెంటర్లలో ఈ-బైక్‌లను అద్దెకు ఇచ్చే ముందు ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సు, ప్రభుత్వం జారీ చేసి పాన్ కార్డు, ఓటర్ కార్డు, ఆధార్ వంటివి ఇవ్వాల్సి ఉంటుంది.

నగరంలో పదిచోట్ల సెంటర్లు

కాకినాడ నగరంలో పదిచోట్ల సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. రైల్వేస్టేషన్, జీజీహెచ్, ఆర్టీసీ కాంప్లెక్స్ భానుగుడి సెంటర్, సర్పవరం జంక్షన్, జగన్నాథపురం, ప్రతాప్‌నగర్ బ్రిడ్జి, ఎన్టీఆర్ బీచ్, ఎస్ఆర్ఎంటీ మాల్, డీమార్ట్ జంక్షన్లలో ఈబైక్‌ల సెంటర్లు ఏర్పాటుకు చేసేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు.



పట్టభద్రుల నియోజకవర్గానికి 3,15,261 మంది ఓటర్లు

- కాకినాడజిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు30 (ఆంధ్రజ్యోతి): తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో 3,15,261 మంది ఓటర్లు ఓటు నమోదు చేసుకున్నట్లు తూర్పు పశ్చిమగోదావరి పట్టభద్రుల నియోజకవర్గం ఓటు నమోదు అధికారి, కాకినాడజిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు తెలిపారు. సోమవారం ఓటర్లజాబితా తుది ప్రచురణ చేశామన్నారు. దీన్ని అల్లూరి సీతారామరాజుజిల్లా, డాక్టరు బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా, తూర్పుగోదావరి జిల్లా, ఏలూరు జిల్లా, కాకినాడ జిల్లా, పశ్చిమగోదావరి జిల్లాల్లో కలెక్టరేట్‌ల్లో ప్రదర్శన నిమిత్తం ఉంచామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో, ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ప్రదర్శించామన్నారు. మొత్తం ఓటర్లు 3,15,261 మంది కాగా దీనిలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 4664, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 64,327, తూర్పుగోదావరి జిల్లాలో 63,441, ఏలూరు జిల్లాలో 42,602, కాకినాడ జిల్లాలో 70,343, పశ్చిమగోదావరి జిల్లాలో 69,884 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

రమణ మహర్షి బోధనలు అనుసరణీయం



రమణ మహర్షికి పూజలు చేస్తున్న భక్తులు

రాచపల్లిలో ఘనంగా రమణమహర్షి 145వ జయంతి



ప్రసంగిస్తున్న వాసుదేవానంద గిరిస్వామి, పాల్గొన్న భక్తులు

ప్రత్తిపాడు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో రమణ మహర్షి 145వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాచపల్లి రమణ ఆశ్రమంలో రమణ సేవాశ్రమ నిర్వాహకులు రమణానంద స్వామిజీ ఆధ్వర్యంలో రమణమహర్షివిగ్రహానికి భక్తులు పూజలు నిర్వహించారు. తొలుత ప్రణవ పతాకాన్ని వాసుదేవానందగిరి స్వామి ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలనను వత్సవాయి సుబ్బరాజు,దంతులూరి రామచంద్రరాజు, సుభద్రమమ్మలు చేయగా అక్షర మణిమాల ఉపదేశ పారాయణాన్ని సిరిపురం రమణ సత్సాంగ నిర్వాహకులు నిర్వహించారు. గోమాత పూజను మదినే శ్రీనివాసరావు-భద్రలక్ష్మి, మాణిక్యాలరావు-లక్ష్మీతులసి నిర్వహించగా భగవాన్ రమణమహర్షి అష్టోత్తర శత నామ అర్చనను, శ్రీ సారాయాగాన్ని బ్రహ్మశ్రీ ఆకుండి కృష్ణ ప్రకాష్‌శర్మ నిర్వహించారు. పుష్పమాలాంకరణ,తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఆలయ ప్రముఖులు బుద్దరాజు చంటిరాజు, రామలక్ష్మి, అన్నవరం దేవస్థానంమాజీ పాలక మండలి సభ్యులు బుద్దరాజు గోపిరాజు, వైస్ ఎంపీపీ బొంకు శ్రీను, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, మినర్వా విద్యాసంస్థల అధినేత డీవీఎస్ రమేష్ రాజులు నిర్వహించారు.

'రమణతత్వంతోనే మానసిక ప్రశాంతత'

రమణతత్వంతోనే మానసిక ప్రశాంతత కలిగి సమాజానికి మేలు చేకూరుతుందని శ్రీ విద్యాపీఠం పీఠాధిపతి వాసుదేవానందగిరి స్వామి అన్నారు. రమణ మహర్షిజయంతి సభకు రామానందస్వామి అధ్యక్షత వహించగా వాసుదేవానంద గిరి స్వామి మాట్లాడుతూ రమణ మహర్షి బోధనలు ఆచరణదాయకమన్నారు. ఈ ఆధ్యాత్మిక సభలో ఇంకా కాకినాడ ఆదిగురు యోగాపీఠాధిపతి సత్‌గురుసత్యాదానంద యోగి, శాంతి ఆశ్రమం మాతాజీ వినంభ్రనంద సరస్వతి, వంగలపూడి సద్గురు సేవా శ్రమ పీఠాధిపతి నిర్విశేషానంద మా తాజీ, లలిత గీతాశ్రమ పీఠాధిపతి విజ్ఞానందగిరి మాతాజీ ముఖ్యఅతిథులుగా హాజరై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం భారీ ఎత్తున్న అన్న సంతర్పణ నిర్వహించారు.

2న అండర్-12 బాలుర ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక

కాకినాడ అర్బన్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లాశాఖ ఆధ్వర్యంలో జనవరి 2న ఉమ్మడి జిల్లా అండర్-12 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక కాకినాడ ఆర్ఎంసీ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పీఎస్ సత్యనారాయణ తెలిపారు. హాజరయ్యే బాలురు 2012, సెప్టెంబరు 1నుంచి 2015, ఆగస్టు 31లోపు జన్మించినవారై ఉండాలన్నారు. హాజరయ్యేవారు తెల్లని వస్త్రాలు, బూట్లు ధరించి రావాలన్నారు.

నూతన సంవత్సర వేడుకలకు పూలబొకేలు సిద్ధం







కడియం, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): పూలకు నిలయమైన కడియపులంక, కడియపుసావరం, కడియం గ్రామాల్లో పూలడెకరేటర్లు గత కొద్దిరోజుల నుంచి పూలబొక్కేల తయారీలో బిజీబిజీగా ఉన్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ప్రతీఒక్కరూ పూలబొక్కేలు ఇచ్చి 'హేపీ న్యూఇయర్' అంటూ శుభాకాంక్షలు చెప్పడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధానంగా కడియపులంక అంతరాష్ట్ర పూలమార్కెట్, కడియం, కడియపుసావరం, బుర్రిలంక గ్రామాలకు చెందిన పూల వ్యాపారులు పూలబొక్కేలను తయారు చేస్తుంటారు. కొంతమంది పూలబొక్కేలను ముందుగా ఆర్డరు ఇచ్చి తయారు చేయమని చెబుతుంటారు. అలా తయారుచేసిన పూలబొక్కేలను ఆయా ప్రాంతాలకు పంపిస్తుంటారు. జర్బెరా, ఆర్కిడ్స్, స్నోబాల్, కార్నిషన్, గ్లాడియేటర్,డచీరోజెస్, క్రిసాంతిమం పూలను బెంగుళూరు, ఊటీ తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్న పూలతో వేల విలువచేసే బొకేలు తయారు చేస్తుంటారు.

మార్కెట్లో రంగుల అమ్మకాలు



అనపర్తి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సర వేడుకల నుంచి సంక్రాంతి వరకు పల్లె లోగిళ్ల రంగుల రంగుల రంగవల్లులతో మెరవాల్సిందే. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ అతివలు తమ ఇంటి వాకిట్లో నూతన సంంత్సరానికి స్వాగతం పలుకుతూ రంగు రంగుల రంగవల్లులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు వేయాల్సిన రంగవల్లుల నుండి బోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలవరకు ఏరోజు ఏరంగవల్లిని వే యాలో అతివలు పేపర్లపై ఇప్పటికే సిద్ధం చేసుకున్నారు. మంగళవారం అర్ధరాత్రికి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇంటి ముంగిళ్లలో రంగులు వేసేందుకు ఇప్పటికే మహిళలు రంగులు కొనుగోలులో బిజీ బిజీగా ఉన్నారు. దీనితో పలువురు వ్యాపారులు తోపుడు బళ్ళపై అమ్మకాలు సాగిస్తున్నారు. అనపర్తిమార్కెట్లో సుమారు 15 వరకు తోపుడు బండ్ల దుకాణాలు వెలవగా వీధుల్లో మరో పది పదిహేను తోపుడు బండ్ల వర్తకులు వ్యాపారం సాగిస్తున్నారు. దుకాణాలు పెరిగిపోవడంతో ఆశించినమేర బేరాలు జరగడం లేదని చిల్లర వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శబ్దకాలుష్యాన్ని సృష్టిస్తున్న 502 బైక్ సైలెన్సర్లు ధ్వంసం

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 502బైక్ సైలెన్సర్లు ధ్వంసం చేశారు. స్థానిక జాంపేట పోలీస్ ఫంక్షన్ హాలు వెలుపుల సోమవారం బైక్ సైలెన్సర్లను రోడ్డుపై వేసి రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ట్రాఫిక్ సీఐలు నబీ, సూరిబాబులు, ట్రాఫిక్ ఎస్ఐలు సిబ్బంది కలిసి జిల్లా అంతటా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధికశబ్ధం కలిగిన సైలెన్సర్లను బైక్ నుంచి తీయించి ధ్వంసం చేశారు. ఎస్పీ నరసింహకిషోర్ మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని, సైలెన్సర్లు విక్రయించే షాపులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



బైక్ సైలెన్సర్లను రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేస్తున్న పోలీసులు

సత్యదేవుడి హుండీల ఆదాయం
రూ.1.52 కోట్లు



హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

అన్నవరం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వివిధ ప్రాంతాల నుంచి అన్నవరం సత్యదేవుడి సన్నిధికి విచ్చేసిన భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రూ.1,52,58,438 నగదు, 16.8 గ్రాముల బంగారం, 745 గ్రాముల వెండి సమకూరాయి. వీటితో పాటుగా యూఎస్ఏకు చెందిన 1901 డాలర్లు, మలేషియా 105, సౌదీఅరేబియా 1230, మరి కొన్ని విదేశీ కరెన్సీ లభ్యమయ్యాయి. లెక్కింపును ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్‌లు పర్యవేక్షించగా సిబ్బంది లెక్కించారు. 28రోజులకు ఈ ఆదాయం సమకూరగా సరాసరిన రోజుకు భక్తులు రూ.5.44 లక్షలు కానుకల రూపంలో హుండీలలో వేసినట్టు ఈవో సుబ్బారావు తెలిపారు.

బంధువే.. బలి తీసుకున్నాడు

బాలుడిని నరికి చంపిన కిరాతకుడు
మద్దిమడుగు గ్రామంలో ఘటన



రక్తపు మడుగులో మృతిచెందిన బాలుడు

ఎటపాక, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీలోని ఆదివాసీ గ్రామమైన మద్దిమడుగులో సోమవారం సాయంత్రం ఓ బాలుడిని సమీప బంధువు గొడ్డలితో నరికి చంపాడు. తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం కోయనరసాపురానికి చెందిన ముర్రం కోటేశ్ తన బంధువైన కణితి నాగరాజు(4)ని పత్తి చేను వద్ద గొడ్డలితో నరికి చంపాడు. ఇది చూసిన మరో బాలుడు గ్రామంలో చెప్పడంతో విషయం వెలుగుచూసింది. కాగా హంతకుడు, హత్యకు గురైన బాలుడు కోయనరసాపురానికి చెందినవారే. కొన్నేళ్ల క్రితం కోటేశు, నాగరాజు తండ్రి కుటుంబాలు పోడు వ్యవసాయం కోసం మద్దిమడుగు ప్రాంతానికి వలసవెళ్లారు. 2 కుటుంబాల మధ్య అప్పుడప్పుడూ గొడవలు జరగడం, పెద్ద మనుషులు కలుగజేసుకుని రాజీ చేయడం జరిగేవని తెలుస్తోంది. కాగా కోటేశ్ మానసిక స్థితి సరిగ్గా లేక హత్యకు పాల్పడినట్టు తెలుస్తోంది. సంఘటనాస్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. కోటేశ్ పరారైనట్టు సమాచారం.

రంప ఏరియా ఆసుపత్రిలో గర్భిణి మృతి

విచారణకు ఆదేశించిన ఐటీడీఏ పీవో

రంపచోడవరం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో నిండు గర్భిణి మృతి చెందింది. మండలంలోని ఆకూరు పంచాయతీ కొయ్యలగూడెం గ్రామానికి చెందిన తెల్లం లక్ష్మిని ప్రసవం కోసం ఆమె భర్త వెంకన్నదొర శుక్రవారం రంప ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చాడు. శనివారం ఆమె పుట్టినరోజు కావడంతో ఇంటికి తీసుకెళ్లి మళ్లీ పురిటి నొప్పులు రావడంతో రాత్రి ఆసుపత్రికి తీసుకొచ్చాడు. ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో అధికంగా రక్తస్రావమైంది. ఆ సమయంలో ఇద్దరు గైనకాలజిస్టు లూ లేరు. డ్యూటీలో ఉన్న చిన్న పిల్లల డాక్టర్ ఆది లక్ష్మి వైద్యం అందించేలోపే లక్ష్మి మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇలాజరిగిందని భర్త వెంకన్నదొర ఆరోపించాడు. సమయానికి వైద్యం అందించి ఉంటే తల్లి, బిడ్డ బతికి ఉండేవారని, పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. కాగా గర్భిణీ మృతిపై విచారణ అధికారిగా సబ్ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీని నియమించినట్టు ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. సోమవారం ఆయన సబ్ కలెక్టర్‌తో కలిసి ఆసుపత్రిని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులు, వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని, గైనకాలజిస్టు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.



మృతురాలు తెల్లం లక్ష్మి

5 కిలోల గంజాయితో ఇద్దరి అరెస్ట్

కరప, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): కరప మండలం నడకుదురులో సోమవారం పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ తోట సునీత తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. నడకుదురులో గంజాయి రవాణా జరుగుతున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. నడకుదురు పూర్ణ ఫంక్షన్‌హాల్ వెనుక అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులది ఒడిస్సా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లా కోరుకొండ మండలం గుంటవాడ గ్రామానికి చెందిన కీల్లో శ్రీను, అల్లూరి సీతారామరాజు జిల్లాలో మండల కేంద్రం దుంబ్రీగూడ గ్రామానికి చెందిన గలేళ్ల రమేష్ అలియాస్ విష్ణుగా గుర్తించారు. ఒడిస్సా రాష్ట్రం నుంచి కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరుకు గంజాయిని తరలిస్తున్నట్టు విచారణలో తేలింది. నిందితుల నుంచి 3 ప్యాకెట్లలో ఉన్న రూ.25వేలు విలువచేసే గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. ఏఎస్ఐ సూరిబాబు, డిప్యూటీ తహశీల్దార్ దుర్గాప్రసాద్, వీఆర్వోలు కుంపట్ల గణపతి, చాగంటి వరుణ్, పోలీసులు పాల్గొన్నారు.

350 గ్రాముల బంగారం, రూ.2లక్షలు చోరీ

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలోని బొమ్మూరు బాలాజీపేట సమీపంలోని రామకృష్ణనగర్‌లో ఒక ఇంట్లో దొంగలు పడ్డారు. బొమ్మూరు పోలీసుల వివరాల ప్రకారం... రామకృష్ణనగర్‌కు చెందిన గరగ అనంతలక్ష్మి జిల్లా కలెక్టర్ కార్యాయలంలో కోఆర్డినేషన్ సూపరింటిండెంట్‌గా పనిచేస్తున్నారు. ఈనెల 26న కాకినాడలో బంధువులు మరణించడంలో కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళాలు వేసుకుని ఊరు వెళ్లారు. తిరిగి ఈనెల 29 రాత్రి రామకృష్ణ నగర్ చేరుకున్నారు. ఇంటి తాళలతో పాటు బీరువా డోరు పగులు కొట్టి ఉంది. బీరువాలో 350 గ్రాముల బంగారు వస్తువులు, రూ.2లక్షలు నగదు కనిపించకపోవండంతో బాధితురాలు బొమ్మూరు పోలీసులు పిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బీ కే(ర్)క్!

- రంగురంగుల కేక్‌లు.. అనారోగ్య కారకాలు
- కృత్రిమ రంగులు కలిపి విచ్చలవిడిగా విక్రయాలు
- తూతూమంత్రంగా ఆహార భద్రత అధికారుల తనిఖీలు

పెద్దాపురం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కేక్ ట్రెండ్ నడుస్తోంది. పండగైనా, పుట్టినరోజైనా, పెళ్లయినా, వార్షికోత్సవమైన, విజయోత్సవమైనా ఏదైనా వస్తువ, వాహనం, యంత్రం కొనుగోలు చేసినా మొదట కేక్ కట్ చేయడం ఆనవాయితీగా మారింది. ఈ పరిస్థితుల్లో వినియోగదారులను ఆకర్షించేందుకు ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులను కలపడం కూడా ఇటీవల అధికమయ్యింది. వాటిని తింటే మధుమేహం, బీపీతో పాటు ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కల్తీ ప్రమాదకర ఆహారం నుంచి ప్రజలను రక్షించడానికి ఎన్నో చట్టాలు ఉన్నాయి. అధికారులు మాత్రం వాటిని అమలుచేయట్లేదు. కొంతమంది వ్యాపారుల స్వార్థం, మరికొంతమందికి అవగాహన లేక కృత్రిమ రంగులు కలిపిన ఆహార పదార్థాలను తయారుచేసి విక్రయిస్తున్నారు. తద్వారా ప్రజలా ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. కేక్‌లలో రంగులు అధికంగా కలుపుతున్నట్టు తెలుస్తోంది.

నిబంధనల అమలు అంతంతే...

స్వీటు షాపు నిర్వాహకులు ఎక్కువమంది ఫుడ్ లైసెన్స్ తీసుకోకుండా చాటుమటున అమ్మకాలు చేస్తుంటారు. కేక్‌లు, స్వీట్లు కవర్లు బాక్సులపై వాటి తయారు తేదీ కచ్చితంగా ముద్రించాలి. స్వీట్లు తయారీలో తప్పనిసరిగా సరి చూసుకోవాలి. చాలా చోట్ల కేక్‌లు, స్వీట్లు తయారీలో అనుమతులు లేని రంగుల వాడుతున్నట్టు తెలుస్తోంది. ఆహార భద్రతాధికారులు తూతూమంత్రంగా దాడులు చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. గడచిన ఏడాదికాలంలో ఆహార భద్రతా అధికారులకు పిర్యాదులు చేశామని కానీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు చెబుతున్నారు.



అద్దాల మేడల్లో అందమైన విషం..

ఇటీవల కార్పోరేట్ స్థాయిలో అద్దాల మేడలుగా ఏర్పాటు చేసి అందులో రంగురంగుల కేక్‌లు నిల్వ ఉంచుతున్నారు. కొన్నాళ్ల క్రితం వరకూ స్థానికులు బేకరీలు నిర్వహించేవారు. కొంతమంది కార్పోరేట్ స్థాయిలో పట్టణాల్లో భారీ ఎత్తున బేకరీలు ఏర్పాటు చేసి అద్దాల నీడలో కేక్‌లను ఉంచుతూ వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. అక్కడ చూస్తే ఎవరికైనా కేక్ కొనాలనిపిస్తుంది. వాటిలో వారం పదిరోజులుగా నిల్వ ఉంచినవి కూడా ఉంటున్నాయని జనం వాపోతున్నారు. ప్రజలకు తెలియకుండా అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారని వైద్యులు సైతం చెబుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో స్వీట్లు, కేక్‌లు తయారుచేసే షాపులు వందల్లో ఉన్నాయి. వీటి ద్వారా నిత్యం రూ.లక్షలాది వ్యాపారం సాగుతోంది. కొన్నిరకాల బ్రాండ్ల పేరుతో ఉన్న షాపుల్లో ఇతర ప్రాంతాల నుంచి స్వీట్లు దిగుమతి చేసుకుని విక్రయిస్తుంటారు. కేక్‌లు, స్వీట్లు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్త వహించాలి. లేదంటే అనారోగ్యం బారినపడక తప్పదు.



బూరుగుపూడిలో రేవ్ పార్టీ

ఒక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు
13 మంది యువకులు, ఐదుగురు యువతుల అరెస్టు



బూరుగుపూడి నాగసాయి ఫంక్షన్ హాల్లో వివరాలు వెల్లడిస్తున్న సీఐ సత్యకిషోర్

కోరుకొండ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న రేవ్ పార్టీపై పోలీసులు దాడి చేసి 18 మందిని అదుపులోకి తీసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ పోలీస్‌స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యకిషోర్ సోమవారం మధ్యాహ్నం వివరాలను వెల్లడించారు. ఈ నెల 27న గుజరాత్ మైక్రో న్యూట్రీషియన్ కంపెనీకి చెందిన సేల్స్ ఎగ్జిక్యూటివ్ గోపాలకృష్ణ రూ.18 వేలకు కోరుకొండ మండలం బూరుగుపూడి జంక్షన్ వద్ద ఉన్న ఏబీఆర్ ఇన్‌ఫ్రా నాగసాయిరాం ఫంక్షన్ హాల్ బుక్ చేసి ఆదివారం అర్ధరాత్రి రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఇక్కడికి పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు, తణుకు, ఆచంట తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం, ధవళేశ్వరం ప్రాంతాలకు చెందిన 10 మంది ఎరువుల డీలర్లను రప్పించారు. గోపాలకృష్ణకు పరిచయం ఉన్న కాకినాడకు చెందిన అను అనే అమ్మాయి ద్వారా ముగ్గురు యువతులను రంపచోడవరం, ధవళేశ్వరం ప్రాంతాల నుంచి ఇద్దరు మొత్తం ఐదుగురు యువతులను ఆదివారం రాత్రి ఫంక్షన్ హాల్‌కు రప్పించారు. ఫంక్షన్ హాలులో రూ.15 వేలకు 5 రూమ్‌లు బుక్ చేశారు. వారందరూ మద్యం తాగుతూ అమ్మాయిలతో డ్యాన్స్‌లు చేస్తూ ఎంజాయ్ చేస్తున్న సమయంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్‌కి వచ్చిన సమాచారం మేరకు స్పెషల్ పోలీస్, లోకల్ పోలీసులు ఫంక్షన్ హాల్‌పై రైడ్ చేశారు. అక్కడ ఉన్న 13 మంది యువకులు, ఐదుగురు యువతులను అదుపులోకి తీసుకున్నట్టు సీఐ తెలిపారు. యువతులను వైద్య పరీక్షల నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. ఫంక్షన్ హాల్ యజమాని సత్తి భామిరెడ్డి పరారీలో ఉండడంతో కుమారుడు రామిరెడ్డి, వివిధ ప్రాంతాల నుంచి యువతులను తీసుకొచ్చిన ట్యాక్సీ డ్రైవర్, సూత్రధారుడైన గోపాలకృష్ణ, 10 మంది ఎరువుల డీలర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసుకున్న సౌండ్ సిస్టమ్, రూ.61 వేలు నగదు, గోపాలకృష్ణ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో ఇద్దరు యువతులను రూమ్‌ల్లో పట్టుకున్నామన్నారు. కేసు లోతుగా విచారణ జరుగుతుందన్నారు. సమావేశంలో కోరుకొండ ఇన్‌చార్జ్ ఎస్ఐ ఎండీ అశ్వాక్ ఉన్నారు.

నిర్వాహకులను అరెస్టు చేశాం : ఎస్పీ

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): బూరుగుపూడి జంక్షన్ వద్ద నిర్వహించింది రేవ్ పార్టీ కాదని అక్కడ మహిళలతో కొంత మంది పార్టీ చేసుకుంటున్నట్టు తెలిసి దాడి చేసి నిర్వాహకులతో పాటు 13 మందిని అరెస్టు చేశామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అసభ్యకరంగా పార్టీలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గోదావరిలో పడి...

యువకుడి గల్లంతు
బయటపడిన మరో యువకుడు

ముమ్మిడివరం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ము రమళ్ల-పల్లంకుర్రు ఏటిగట్టు రోడ్డులో మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు అదుపు తప్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం అయినాపురం అవుట్ ఫాల్ స్లూయిజ్ వద్ద గోదావరి పాయలో పడ్డారు. ఒక యువకుడు గల్లంతు కాగా మరో యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఉప్పలగుప్తం మండలానికి చెందిన పెయ్యల స్టీఫెన్, దోనిపాటి అభిషేక్ సోమవారం రాత్రి యానాం వెళ్లి తమ స్వగ్రామానికి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అభిషేక్ మోటార్‌సైకిల్ నడుపుతుండగా స్టీఫెన్ వెనుక కూర్చున్నాడు. అయినాపురం అవుట్‌ఫాల్ స్లూయిజ్ వద్ద మోటార్ సైకిల్ చెట్టును ఢీకొనడంతో అభిషేక్ గోదావరి పాయలో పడి గల్లంతయ్యాడు. స్టీఫెన్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అభిషేక్ కోసం పోలీసులు, స్థానికులు గాలింపు చేపట్టారు.



బయటపడిన స్టీఫెన్

'న్యాయవాదులపై పోలీసుల దురుసు ప్రవర్తన తగదు'

పిఠాపురం, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులపై పోలీసుల దురుసు ప్రవర్తన తగదని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ధర్మారెడ్డి, జీఎస్ భాస్కరాచార్యులు అన్నారు. అనంతపురం జిల్లా త్రీటౌన్ పోలీసుస్టేషన్‌లో తమ పరిధిని దాటి సివిల్ వివాదంలో జోక్యం చేసుకుని న్యాయవాది శేషాద్రి పట్ల దురుసుగా ప్రవర్తించి అతడి మరణానికి కారణమయ్యారని తెలిపారు. న్యాయవాదులపై పోలీసుల దౌర్జన్యాలపై సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనితలు స్పందించి తక్షణం విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆక్వా రైతులకు నాబార్డు రుణాలు

గోదావరి జిల్లాల ఆక్వా ప్రాంతీయ సదస్సులో నాబార్డు, మత్స్యశాఖ అధికారులు



సదస్సులో మాట్లాడుతున్న నాబార్డు సీజీఎం

రాజమహేంద్రవరం, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఆక్వా రంగంలో చిన్న, మధ్యతరగతి రైతులతోపాటు కార్పోరేట్ రంగానికి నాబార్డు రుణాలు ఇస్తున్నట్టు నాబార్డు సీజీఎం ఎం.ఆర్.గోపాల్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని లాహాస్పిన్‌లో సోమవారం మత్స్యశాఖ, నాబార్డు ఆధ్వర్యంలో జరిగిన గోదావరి జిల్లాల ఆక్వా రైతుల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. చేపలు, రొయ్యల సాగు చేస్తున్న రైతులకు నాబార్డు ఆసరాగా ఉందన్నారు. భారతదేశంలో రొయ్యల పెంపకం, ప్రాసెసింగ్, ఎగుమతి రంగాలకు సంబంధించి నాబార్డు రుణాలు ఇవ్వడానికి వ్యూహ రచన చేస్తున్నట్టు చెప్పారు. దేశంలో 70 శాతం ఆక్వా, మత్స్య ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్‌లో ఉందన్నారు. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉండడం వల్ల ఫిషరీస్ ఎగుమతుల్లో రికార్డుస్థాయి వృద్ధి నమోదైందన్నారు. ప్రతి కుటుంబం నుంచి వ్యాపారవేత్తలు తయారీ లక్ష్యంతో సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర2047లో భాగంగా పనిచేస్తున్నామన్నారు. మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లాల్ మహ్మద్ మాట్లాడుతూ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలోనే 70 శాతం ఆక్వా కల్చర్ సాగు ఉందన్నారు. 540 34 మంది రైతులకు విద్యుత్ రాయితీలు అందిస్తున్నట్టు చెప్పారు. సదస్సులో నాబార్డు సీజీఎం డా.ఏ.వి. భవానీ శంకర్, ఎస్ఎల్‌బీసీ ఏజీఎం శ్రీనివాసదాస్యం, ఏజీఎం ఎస్ఎల్‌బిసి శ్రీనివాస్, డా.ఏవీ. మాధురి, ఐసీఏఆర్ -సీఎం ఎఫ్ఆర్ఐ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.జెకె. కిజాకుడన్, ఎంపీఈడీఏ జాయింట్ డైరెక్టర్ విజయకుమార్ ఎరగల్ పాల్గొన్నారు.



లాంగ్ జంప్ చేస్తున్న అభ్యర్థి

కానిస్టేబుల్ అభ్యర్థులకు
దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభం

కాకినాడ క్రైం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సివిల్, ఏపీఎస్పీ ఐఆర్ కానిస్టేబుళ్ల నియామక ఎంపిక ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు సోమవారం కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభమయ్యాయి. తొలిరోజు 273 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకాగా తదుపరి పరీక్షకు 163మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు సోమవారం దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పర్యవేక్షించారు.



అభ్యర్థి ఎత్తు కొలుస్తున్న దృశ్యం

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మానేపల్లి హైస్కూల్లో వక్కలంక రామారావు ప్రతిభా పురస్కారాల పంపిణీ



ప్రతిభా పురస్కారాలు అందుకుంటున్న విద్యార్థులు

పి.గన్నవరం, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు నైతిక విలువలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విశ్రాంత జిల్లా ఉపవిద్యా శాఖాధికారి మైలవరపు రవీంద్రనాథ్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం మానేపల్లి బాలుర జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం వక్కలంక రామారావు ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటసూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించగా రవీంద్రనాథ్ మాట్లాడారు. మానేపల్లి హైస్కూల్లో వక్కలంక రామారావు ఉపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం పనిచేశారని, ఆయనకు ఈ ప్రాంతంతో విడదీయరాని బంధం ఉందన్నారు. ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం నాకు కూడా ఉందని పాత జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. మానేపల్లి హైస్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో, వివిధ హోదాల్లో పనిచేస్తున్నారన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగి విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకే పాఠశాల పూర్వ విద్యార్థులైన రామారావు తనయులు గత ఎనిమిదేళ్లుగా ఈ ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే ప్రతి ఏడాది ఏడో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నారని ఆయన చెప్పారు. అలాగే బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాలిదేవర శ్రీనివాసరావు, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి.సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ వక్కలంక రామారావు ప్రతిభా పురస్కారాలు ప్రతి ఏడాది విద్యార్థులకు ఆయన తనయులు అందించడం అభినందనీయమన్నారు. 2023-24 విద్యాసంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలుర పాఠశాల విద్యార్థి గోగు వెస్లేరాజు, బాలికల పాఠశాల విద్యార్థిని మోకా రక్షితకు రూ.5వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో హైస్కూలు చైర్మన్లు జోగి కుమారకృష్ణ, కొమ్ముల రమాదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు గోగు దేవరాజు, మోకా సూర్యకుమారి పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగుతున్న శిక్షణ



ఎస్ఆర్ఎం మేళాలో దృశ్యం

దివాన్‌చెరువు, డిసెంబరు30 (ఆంధ్రజ్యోతి): రాజానగరం మండలంలోని కొండగుంటూరు సత్యసాయి పరిమళ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న ఆరో బ్యాచ్ ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతోంది. తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు ఇక్కడ శిక్షణ పొందుతున్న సంగతి తెలిసిందే. ఐదో రోజైన సోమవారం శిక్షణ కార్యక్రమాలు ఆసక్తికరంగా సాగాయి. పాఠశాల సంసిద్ధత కార్యక్రమం అనే నూతన అంశాన్ని సమాజానికి ఉపాధ్యాయులు ఏవిధంగా పరిచయం చేయాలనే విషయమై శిక్షణా శిబిరంలో వివరించారు. ప్రధానంగా అడ్మిషన్ల సమయంలో విద్యార్థులను పాఠశాలలో చేర్పించే ప్రక్రియను ఒక మేళాగా నిర్వహించడాన్ని డెమోగా చూపారు. ఈ సందర్భంగా శిక్షణ కోర్సు డైరెక్టర్ పి.రాంబాబు, ఎంఈవో సీహెచ్ వి.సోమిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యలో ఎస్ఆర్ఎం మేళా ఒక నూతన ఒరవడిని సృష్టిస్తుందన్నారు. ప్రాథమిక విద్యలో ఎఫ్ఎల్ఎన్ గణనీయమైన మార్పును తీసుకువచ్చిందని చెప్పారు. డైట్ లెక్చరర్ జానకీదేవి, ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ జి.అనూష, కేఆర్పీలు గౌతమ్‌కృష్ణ, ఈశ్వర్ డీఆర్పీలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి



నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

రాజమహేంద్రవరం అర్బన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండు సెంటర్‌లో నిరసన చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సీపీఐ సీనియర్ నాయకులు నల్లా రామారావు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమాక్రసీ నాయకులు సూరిబాబు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమన్నారాయణ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జే.రాంబాబు మాట్లాడుతూ అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పవన్, పి.తులసి, సీపీఐ, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు, పౌరహక్కుల సంఘం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తమ్మన్న దొరకు ఆదర్శ రైతు అవార్డు



డిప్యూటీ స్పీకర్ నుంచి అవార్డు అందుకుంటున్న దృశ్యం

గోకవరం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పామాయిల్ పంట సాగులో అధిక దిగుబడి సాధించినందుకు గోకవరం మాజీ సొసైటీ అధ్యక్షుడు దాసరి తమ్మన్నదొర ఆదర్శ రైతు అవార్డును అందుకున్నారు. రాజానగరం మండలం ఒడిసలేరు గ్రామ సమీపంలో ఆదివారం జీఎస్ఎల్ మెడికల్ కళాశాల అధినేత గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో పామాయిల్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పతాంజలి ఆయిల్ ఫుడ్స్ లిమిటెడ్ నిర్వాహకులు పామాయిల్ సాగులో అధిక దిగుబడులు సాధించిన రైతుల వివరాలను కార్యక్రమంలో వెల్లడించారు. పామాయిల్ సాగులో అత్యధిక దిగుబడి సాధించిన తమ్మన్నదొరను ఆదర్శ రైతుగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు నుంచి తమ్మన్నదొర అవార్డును అందుకున్నారు.

గొప్ప రాజనీతిజ్ఞుడు మన్మోహన్‌సింగ్

దివాన్‌చెరువు, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): గొప్ప రాజనీతిజ్ఞుడు మన్మోహన్‌సింగ్ అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య వైశ్రీనివాసరావు అన్నారు. మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ నన్నయ విశ్వవిద్యాలయంలో అధికార్లు, అధ్యాపకులు ఘన నివాళులర్పించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి వీసీ తదితరులు పూలమాలలు వేసి అంజలిఘటించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డీన్ ఎస్.ఉదయభాస్కర్, సహాయాచార్యులు ఎస్.కిరణ్‌చంద్ర ప్రసంగించారు. మన్మోహన్‌సింగ్ ఆత్మశాంతికై కొద్దిసేపు మౌనం పాటించారు. విశ్వవిద్యాలయ అధికార్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ 50వేలు సహాయం

రాజమహేంద్రవరం కల్చరల్ డిసెంబర్ 30 (ఆంధ్రజ్యోతి): రాజమండ్రి వర్తకుల సేవా సంస్థ, చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు సోమవారం ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న 23వ వార్డుకు చెందిన యడ్ల రామారావుకు రూ.50వేల చెక్కును ట్రస్టు డైరెక్టర్ లక్కోజు వీరభద్రరావు, మాజీకార్పొరేటర్ వాకచర్ల కృష్ణ అందించారు.

ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా పార్కులను తీర్చిదిద్దాలి

కమిషనర్ కేతన్ గార్గ్

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా పార్కులను తీర్చిదిద్దాలని నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం నగరంలో 10వ డివిజన్ సాయినగర్, 17వ డివిజన్‌లో సాయికృష్ణనగర్ పార్కులను పరిశీలించారు. ఈసందర్భంగా అక్కడ పనిచేసే సిబ్బందితో ఆయన మాట్లాడారు. పార్కు నిర్వహణతో పాటు స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఎస్ఆర్‌సీపీ పంపింగ్ స్టేషన్ వద్ద డ్రైన్‌లో నుంచి చెత్తను పైకి తీసుకు వస్తున్న కన్వేయర్ బెల్టును ఆయన పరిశీలించారు. బెల్టును వెంటనే మార్పు చేయాలని, ఎప్పటికప్పుడు దాని పని తీరు పరిశీలించాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈలు మదర్సాఅలీ, రీటా, డిఈఈ నిరూపాక్షరావు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



అనపర్తి బాలికోన్నత పాఠశాలలో జరిగిన సైన్స్ ఫెయిర్‌ను తిలకిస్తున్న దృశ్యం

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు

సైన్స్ ఫెయిర్‌లు దోహదం

ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ సుధాకరరెడ్డి

అనపర్తి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్‌లు ఉపకరిస్తాయని ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకరరెడ్డి అన్నారు. సోమవారం అనపర్తిలోని బాలికోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు అంశాలను తిలకించి వాటి విశిష్టత తెలుసుకున్నారు. మండల పరిధిలోని ఏడు ఉన్నత పాఠశాలల నుంచి సుమారు 30 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో అనపర్తి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన రాబోట్ కార్ ప్రథమ స్థానంలో నిలవగా, పులగుర్త జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఫైర్ డిటెక్షన్ అండ్ ఎలర్ట్ సిస్టమ్ ద్వితీయస్థానం, కుతుకులూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన మైక్రోస్కోప్ మోడల్ తృతీయస్థానం సాధించాయి. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కర్రి శేషారత్నం, ఎంఈవో పుష్పలత, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



దుప్పలపూడిలోని రైస్ మిల్లును సందర్శించిన అనపర్తి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

విద్యార్థులకు పరిశ్రమలపై అవగాహన అవసరం

అనపర్తి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు పరిశ్రమలపై అవగాహన కల్పించడం అవసరమని అనపర్తి బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం పులగం వెంకటరెడ్డి అన్నారు. సోమవారం పాఠశాల విద్యార్థులకు ఇండస్ట్రియల్ టూర్ నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పలపూడి గ్రామంలోని ఒక రైస్‌మిల్‌కు తీసుకువెళ్లి మిల్లింగ్‌పై అవగాహన కల్పించారు. రైస్ మిల్ అధినేత పి.బుజ్జి ధాన్యం మిల్లింగ్ చేసే విధానాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్ రాజేష్, టీవీ నాయక్, కె.వినోద్ కుమార్, ఎస్.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వం



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధికి చిరునామ కూటమి ప్రభుత్వమని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 31వ డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. స్థానిక 22, 23 డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలన చేశారు. ఈసందర్భంగా వాసు మాట్లాడుతూ వైసీపీ పాలకులు నగరాభివృద్ధిని విస్మరించారని, పైపై మెరుగులు దిద్ది దానినే అభివృద్ధి అని చెబుతూ నగరాన్ని మురికి కూపంగా మార్చేసారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తప్పులు చేయదు, తప్పులను ప్రోత్సహించదన్నారు. నగరంలో గుంతలను పండగలోపు పూడ్చడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో రూ.10కోట్లతో పనులు పూర్తి చేశామన్నారు. రూ22.51కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా రూ3.90కోట్ల పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. రూ.33.42 కోట్ల విలువైన పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో రూ.70కోట్ల పనులు ప్రారంభించామన్నారు. ఐదేళ్లుగా వైసీపీ చేసిందేమిలేదన్నారు. ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం తయారు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. టీడీపీ నాయకులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎస్టీయూ 2025 నూతన క్యాలెండర్, 10వ తరగతి స్టడీ మెటీరియల్‌ను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించారు. సోమవారం తిలక్‌రోడ్డులోని తన కార్యాలయంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు డానియేలుబాబు, అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును కలిసారు. ఈసందర్భంగా నూతన క్యాలెండర్, స్టడీమెటీరియల్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పదో తరగతి విద్యార్థులకు ఈ స్టడీమెటీరియల్ ఎంతగానో ఉపయోపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈసందర్భంగా ఎస్టీయూ నాయకులను అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం వాల్ క్యాలెండర్‌ను రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆవిష్కరించారు. సోమవారం తన కార్యాలయంలో టీఎన్‌యుఎస్ సంఘం రాష్ట్ర కార్యదర్శులు కంచెపు జయరాజు, రిమ్మలపూడి సత్యనారాయణ మూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షుడు లజపతిరాయ్, జిల్లా అధ్యక్షుడు ఉండవిల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డి.సురేష్‌కుమార్, సంఘం సలహాదారుడు కొత్తపల్లి వీర్రాజులు గోరంట్లను కలిశారు. ఈసందర్భంగా క్యాలెండర్‌ను గోరంట్ల ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పెనుమాక భాస్కరావు, సూరంపూడి నాగేశ్వరరావు, ఎస్‌వియన్ మూర్తి, రాష్ట్ర మహిళా కార్యదర్శి యార్లగడ్డ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

30శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలి

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ (1938) జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు వి.అప్పయ్యశాస్త్రి డిమాండ్ చేశారు. స్థానిక నెహ్రూనగర్ స్కూల్‌లో సోమవారం జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఏ ఉదయ బ్రహ్మంతో కలిసి వారు మాట్లాడారు. పెండింగ్ డీఏ బకాయిలను, పీఆర్‌సీ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డేవిడ్ లింగ్ స్టన్ మాట్లాడుతూ అగస్టు నుంచి రావాల్సిన నైట్ వాచ్‌మెన్ల జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

కేసుల సత్వర పరిష్కారానికి డీఎల్ఎస్ఏ దృష్టికి తీసుకురండి

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): కేసుల సత్వర పరిష్కారానికి ఎలాంటి సమస్య ఉన్నా డీఎల్ఎస్ఏ దృష్టికి తీసుకురావాలని 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.మాధురి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్‌బాబు కోరారు. సోమవారం డీఎల్ఎస్ఏలో ప్యానల్ న్యాయవాదులు, డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో నిర్వహించిన మానిటరింగ్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.

బీసీ, ఎస్సీల కులగణన జరపాలి

మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్



మాట్లాడుతున్న మాజీ ఎంపీ హర్షకుమార్

రాజమహేంద్రవరం సిటీ,డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలు, ఎస్సీల కులగణన జరపాలని అమలాపురం మాజీ ఎంపి జీవి హర్షకుమార్ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలో రాజీవ్ గాంధీ విద్యాసంస్థల్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీల కుల గణన ఎప్పుడు జరిగిందో సీఎం చంద్రబాబు చెప్పాలన్నారు. రాష్ట్రంలో బీసీలు ఎంత మంది, ఎస్సీలు ఎంత మంది ఉన్నారో దానిని బట్టే రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. ఎస్సీ కుల గణన జరుగకుండా వర్గీకరణకు ఎలా ముందుకువెళ్తున్నారని ప్రశ్నించారు. ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు.

జీజీహెచ్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

రాజమహేంద్రవరం అర్బన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన బోధనాసుపత్రి (జీజీహెచ్)లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. రోగులు, వారి సహాయకుల నుంచి ఆసుపత్రి స్పెషల్ ఆఫీసర్ భాస్కరరెడ్డి ఫిర్యాదులు, సూచనలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ సూపరింటెంటెండెంట్ డాక్టర్ కృష్ణంరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి అర్జీని పరిశీలించి న్యాయం చేయాలి: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు పరిష్కరించి అర్జీదారునికి పూర్తిగా న్యాయం చేయాలని ఆర్డీవో కార్యాలయం పరిపాలనాధికారి ఎం.సుజాత అన్నారు. సోమవారం రాజమహేంద్రవరంలోని ఆర్డీవో కార్యాలయంలో పీజీఆర్ఎస్ - మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి 14అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీని నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డివిజన్ స్థాయిలోని పలు విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవ కలిగి ఉండాలి
జిల్లా కలెక్టర్ ప్రశాంతి
కలెక్టర్‌కు చెక్కు అందించిన శ్రీనివాస్

కడియం, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ బాధ్యత క్రింద దివ్యాంగులకు చేయూత ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. జేగురుపాడు శ్రీరామదాసు పేపరుబోర్డు ఎండీ నల్లమిల్లి శ్రీనివాస్ సోమవారం సాయంత్రం కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ ప్రశాంతికి రూ.లక్ష చెక్‌ను అందచేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం 13వ డివిజన్ అంబేడ్కర్ నగర్ టీడీపీ అంగన్‌వాడి కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పల వెలుగు కుమారి, టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్రా చిన్ని ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా 500మందికి రగ్గులు, చీరలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమలో తెలుగు మహిళా నగర అధ్యక్షురాలు కొసూరి చండీప్రియ, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్లు కొయ్యన కుమారి, డివిజన్ అధ్యక్షుడు నగర బోయిన రామకృష్ణ, ఎస్సీసెల్ నగర ఉపాధ్యక్షుడు రాయి అప్పన్నబాబు, మల్లెల శ్రీను, పసుపులేటి కృష్ణ చైతన్య, ఏలూరి దేవీప్రసాద్, చుక్కా రామకృష్ణ, పి.సత్యనారాయణ, ఆర్.రాజు, కర్షం లక్ష్మినాయుడు, కోరుకొండ చిరంజీవి , తాళ్ళూరి రాజేంద్రప్రసాద్, దారా యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

దివాన్‌చెరువు, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): బాల్యవివాహాల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కొత్తతుంగపాడు గ్రామానికి చెందిన డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు యాళ్ల మాసరయ్య కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో అర్జీ అందజేశారు. కొత్తతుంగపాడు అంగన్‌వాడీకేంద్రం కోడ్‌నెం256 పరిధిలో ఈనెల25న జరిగిన బాల్యవివాహంపై ఫిర్యాదు చేసినట్టు విలేకరులకు తెలిపారు. ఈఫిర్యాదుపై తహశీల్దారు, డిసిపిఓ స్పందించిన తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బాల్యవివాహాల నిర్మూలనకు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు పట్టించుకోవడం లేదని ఆ ఫిర్యాదులో ఆరోపించారు కావున సంబంధిత కమిటీపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పిల్లల సంరక్షణ నిలయానికి బాలిక తరలింపు

దివాన్‌చెరువు, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): కొత్తతుంగపాడు గ్రామంలో ఇటీవల వివాహమైన బాలికను పిల్లలసంరక్షణా నిలయంలో చేర్పించినట్లు డిసిపిఓ రాజ్‌కుమార్ సోమవారం తెలిపారు. వివాహిత బాలికను సోమవారం చైల్డ్ వేల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపర్చి, అనంతరం గృహంలో చేర్పించామని తెలిపారు. ఈ బాల్యవివాహానికి సంబంధించి తాము ఇచ్చిన ఫిర్యాదుపై రంగంపేట పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైందని రాజ్‌కుమార్ చెప్పారు.

జాబ్ మేళాలో 41మంది ఎంపిక

రాజానగరం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాజానగరంలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో 41 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా నైపుణ్యాధికారి ఎం.పెరుమాళ్‌రావు, జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు. వారు మాట్లాడుతూ జాబ్ మేళాలో మూడు కంపెనీలు పాల్గొన్నాయన్నారు. ఇంటర్వ్యూలకు 97 మంది నిరుద్యోగ యువత హాజరుకాగా 41 మంది ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జేపీ రూఫ్సీ, కంపెనీ హెచ్ఆర్, కోఆర్డినేటర్ గణేష్, సీడప్ కోఆర్డినేటర్ విశ్వనాథ్, స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రియ తదితరులు పాల్గొన్నారు.



బలభద్రపురంలో హంస వాహనంపై ఊరేగుతున్న స్వామివారు

హంస వాహనంపై విహరించిన శ్రీనివాసుడు

బిక్కవోలు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): బలభద్రపురంలోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరుని ద్వితీయ బ్రహ్మోత్సవాలు సోమవారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభించి విశేష పూజలు, అష్టలక్ష్మీ యాగం చేశారు. రాత్రి స్వామి, అమ్మవార్లను సరస్వతి దేవి అవతారంలో అలంకరించి హంస వాహనంపై మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ మల్లిడి గంగారెడ్డి అన్న ప్రసాదాన్ని అందించారు. ద్రాక్షారామానికి చెందిన సత్తి సుబ్బారెడ్డి దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు అందించారు.

పందలపాకలో రెవెన్యూ సదస్సు

బిక్కవోలు, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): పందలపాకలో సోమవారం సర్పంచ్ ఎస్.పద్మావతి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 11 మంది రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులు అందించారని బిక్కవోలు తహశీల్దార్ సత్యకృష్ణ తెలిపారు. వారు ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రీసర్వే ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఎమ్మెల్యే నల్లమిల్లి

రంగంపేట, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రైతుల భూ సమస్యలను పరిష్కరించడంలో కూటమి నాయకులు కృషి చేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జి.దొంతమూరు గ్రామంలో భూ రీసర్వే ప్రారంభోత్సవ ర్యాలీని నిర్వహించిన అనంతరం మాట్లాడారు. భూముల రీసర్వేలో గత ప్రభుత్వంలో అనేక తప్పిదాలు జరిగాయని వాటిని సరిచేయడానికే కూటమి ప్రభుత్వం భూ రీసర్వే ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నీలపాల త్రిమూర్తులు, ఎలుగుబంటి సత్తిబాబు, గిరజాల సత్తిబాబు, తహశీల్దార్ కోసు అనసూయ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసమే ఆలంబనగా విద్యార్థులు విజేతలు కావాలి

అనపర్తి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : స్వామి వివేకానందుని బోధనల స్ఫూర్తితో ఆత్మ విశ్వాసమే ఆలంబనగా విద్యార్థులు విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తిలోని శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వివేక పథం 2025 పేరుతో విద్యార్థులకు వివేకానందుని సాహిత్యంపై నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సోమవారం అనపర్తిలోని చిర్ల తిలక్‌రెడ్డి వర్తక సంఘ కల్యాణ మండపంలో బహుమతి ప్రదానోత్సవం చేశారు. జాతీయ యువజనోత్సవం పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో పోటీ పరీక్షల్లో 21 విద్యా సంస్థలకు చెందిన 63 మంది విద్యార్థులకు, 21మంది ఉపాధ్యాయులకు స్వామి సాహిత్యాన్ని, ప్రశంసా పత్రాన్ని అందించారు. మండల పరిధిలో మొదటిస్థానం సాధించిన అనపర్తి బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఎం.షణ్ముఖశ్రీ, ద్వితీయస్థానం సాధించిన బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.ప్రియలక్ష్మి, తృతీయస్థానం సాధించిన కేఏఆర్ పాఠశాల విద్యార్థి ఎం.సందీప్‌రెడ్డిలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వామీజీ సాహిత్యం, ప్రశంసా పత్రం, రూ.1000 నగదు అందించారు. కార్యక్రమంలో ఉత్తర కాశీ ఆద్వైత ఆశ్రమ ప్రతినిధి స్వామి సూర్య భాస్కరేంద్ర సరస్వతి మహరాజ్, గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకరరెడ్డి, ఎంపీడీవో ఎమ్.రామకృష్ణారెడ్డి, తహశీల్దార్ అనిల్ కుమార్, మహర్షి సాగర్, సత్తి దేవదానరెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యుడు దుర్గాప్రసాద్ సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టమ్‌కు 22 అర్జీలు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టంకు 22 అర్జీలు వచ్చాయి. ఈసందర్భంగా ఎస్పీ డి.నరసింహకిషోర్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఎస్పీ మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్‌బీఎం మురళీకృష్ణ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ నరసింహకిషోర్

ధాన్యం కొనుగోలు చేయాలని వినతి

గోకవరం, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని పండించిన వరి పంటను కొనుగోలు చేయాలంటూ అచ్చుతా పురానికి చెందిన పలువురు రైతులు సోమవారం వ్యవసాయాధికారులకు వినతి పత్రం అందజేశారు. టార్గెట్ పూర్తయిందని ధాన్యం కొనుగో లును హఠాత్తుగా అధికారులు నిలిపివేయడం సమంజసం కాదన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులుగా పెట్టి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ అచ్చుతాపురం రైతులు నల్లల వెంకన్నబాబు, చిటికిన సత్య నారాయణ, నల్లల రాంబాబు, గంగిశెట్టి సీతారాములు, పట్నాల నాగు, బుజ్జి తదితరులు మండల వ్యవసాయాధికారిణి రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు.



విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తున్న దృశ్యం

ఆకట్టుకున్న విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన


రంగంపేట, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీయడానికి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని బీజేపీ మండల అధ్యక్షుడు ఎం.సాయిరాం అన్నారు. సోమవారం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి, ప్రదర్శనల సమన్వయకర్త కె.శ్రీనివాసరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారథిల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషిని ఆయన అభినందించారు. మండలంలో 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి 25కు పైగా ప్రదర్శనలు ఏర్పాటు చేశారని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరావు చెప్పారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలను వచ్చేనెల నాలుగో తేదీన శ్రీసత్యసాయి గురుకులం రాజమహేంద్రవరంలో నిర్వహించే జిల్లాస్థాయి ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మండవిల్లి గుప్తా, పోతుల వీర సుందరరావు, తోట భాస్కరరావు, జనసేన నాయకుడు గుండుబిల్లి ప్రసాద్, టీడీపీ నాయకులు పోతుల చిన్నికాపు, అంచూరి సహదేవుడు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


నేడు మండల పరిషత్ సమావేశం

బిక్కవోలు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): బిక్కవోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేటి ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.శ్రీనివాస్ తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నల్లమిల్లి హాజరవుతారని తెలిపారు. సమావేశంలో మండలంలో పింఛన్లు పొందుతూ మృతి చెందిన 15 మందికి వారి తరపున మంజూరైన పింఛన్లను అందజేస్తారన్నారు. అధికారులు తగిన సమాచారంతో సమావేశానికి హాజరు కావాలన్నారు.

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి..

మండలంలోనున్న పింఛనుదార్లందరికీ మంగళవారం ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ వి.శ్రీనివాస్ తెలిపారు. మండలంలో 10,557 మంది పింఛనుదారులు ఉన్నారని వీరికి మంగళవారం నాడు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.







క్రైం వార్షిక సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ కిశోర్

సైబర్ నేరాలు పెరిగాయి..

- క్రైం రేటు తగ్గుముఖం
- 7437 ఎఫ్ఐఆర్‌ల నమోదు
- 282 మంది మృత్యువాత
- జిల్లా ఎస్పీ నరసింహకిశోర్

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సైబర్, చీటింగ్ నేరాలు మినహా క్రైమ్ రేటు దాదాపుగా తగ్గుముఖం పట్టిందని జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ అన్నారు.రాజమహేంద్రవరం జాంపేట పోలీస్ కల్యాణ మండపంలో సోమవారం జరిగిన సమావేశంలో 2023-24 ఏడాదికి సంబంధించి క్రైం వార్షిక నివేదికను సోమవారం వెల్లడించారు. చీటింగ్ కేసులు 2023లో 346 కేసులు నమోదు కాగా 2024లో 355 కేసులు నమోదయ్యాయి. ఇక్కడ 03 శాతం మేర పెరిగింది. సైబర్ నేరాల విషయానికి వస్తే 2023లో 120 కేసులు నమోదు కాగా 2024లో 140 కేసులు నమోద య్యాయి. ఇది గత యేడాదితో పోల్చితే 17శాతం మేర కేసులు పెరిగాయి. జిల్లాలో 2023 ఏడాదితో పోల్చితే ఎఫ్ఐఆర్‌ల నమోదు 0.8 శాతం తగ్గింది. గతేడాది 8079 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా ఈ ఏడాది 7437 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.పీజీఆర్ఎస్‌లో 1721 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. గతేడాది 1897 ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఏడాది 0.9 శాతం తగ్గింది. జిల్లాలో ఈ ఏడాది జరిగిన 789 రోడ్డు ప్రమాదాల్లో 282 మంది మృతిచెందారు. 845 మంది గాయపడ్డారు.2023తో పోల్చితే రోడ్డు ప్రమాదాల సంఖ్య 18 శాతం తగ్గింది. జిల్లాలో అదృశ్యం కేసులు 641 నమోదు చేశారు. బాలురు 31 మంది, బాలికలు 145 మంది, మేజర్ వ్యక్తులు 207 మంది, మహిళలు 258 మంది ఉన్నారు. ఇందులో 544 కేసులు ఛేదించారు. 97 కేసులు ఛేదించాల్సి ఉంది. గతేడాది మిస్సింగ్ కేసుల్లో 60 మందిని ఈ ఏడాది కనుగొన్నారు. అక్రమ మద్యం కేసులు 469 నమోదు కాగా సారాయి కేసులు 415 నమోదు చేశారు. మద్యం కేసుల్లో 472 మందిని, సారాయి కేసులో 418 మందిని అరెస్టు చేశారు.ఈ ఏడాది 2013.276 లీటర్ల మద్యం, 14.980 లీటర్ల సారాయి స్వాధీనం చేసుకున్నారు. హత్యానేరాలు తగ్గుముఖం పట్టాయి. 2023లో 24 హత్యలు జరగ్గా 2024లో 23 హత్యలు జరిగాయి.జిల్లాలో 855 దొంగతనాల్లో రూ. 8,36,00,666 చోరీకి గురైంది. అయితే రూ.4,40,74,840 రికవరీ చేశారు. దోపిడీలు 30 శాతం తగ్గాయి. ఇంటి దొంగతనం కేసుల్లో 355 కేసులు ఛేదించారు. పగలు, రాత్రి పూట చోరీలు 16 శాతం తగ్గాయి.జిల్లాలో అత్యాచారాల కేసులు 890 నమోదయ్యాయి.2023లో 1032 కేసులు నమోదయ్యాయి.ఈ ఏడాది 14 శాతం మేర తగ్గాయి.ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు గతేడాది 101 నమోదు కాగా ఈ ఏడాది 101 నమోదయ్యాయి.ఈ కేసుల్లో ఇప్పటి వరకు 70 మందికి రూ41,85,000 పరిహారం ఇప్పించడం జరిగింది. జిల్లాలో మోటర్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన 86117 మందిపై కేసులు నమోదు చేశారు. వీటిలో హెల్మెట్ లేకుండా బైక్‌లు నడిపిన వారిపై 42,562 కేసులే అధికం..జిల్లాలో డయల్ 112కు ప్రాధాన్యత పెరిగింది. గతేడాది డయల్ 112కు 15,483 కాల్స్ రాగా ఈ ఏడాది 18210 కాల్స్ వచ్చాయి. కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మహిళ రక్షక్ టీమ్ జిల్లా వ్యాప్తంగా చాలా వేగంగా చైతన్యవంతం చేసింది. 6 బృందాలతో మహిళా రక్షక్ జిల్లాలో ఆపదలో ఉన్న మహిళలను రక్షిస్తుంది. మహిళా రక్షక్ టీమ్‌కు హెల్ప్ లైన్ నెంబరు 94932 06006 ద్వారా 50 ఫిర్యాదులు అందగా క్షణాలో చేరుకుని న్యాయం చేయగలిగారు.

ఈగల్‌తో గంజాయి కి చెక్

జిల్లాలో గతేడాది గంజాయి కేసులు 69 నమోదు కాగా 338 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 5269.797 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని 51 వాహనాలు సీజ్ చేశారు. 2024లో 65 కేసులు నమోదు కాగా 195 మందిని అరెస్టు చేసి 2836.634 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని 23 వాహనాలు సీజ్ చేశారు.రాష్ట్ర హోం శాఖ ఇటీవల ప్రవేశపెట్టిన ఈగల్ టీమ్ తో గంజాయి అక్రమ రవాణాకు చెక్ పెడుతున్నారు. ఒక సీఐ, ఒక ఎస్ఐ, ఆరుగురు కానిస్టేబుళ్లు ఒక బృందంగా పని చేస్తారు.రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు ఈ బృందాన్ని అమరావతి నుంచి రాష్ట్ర హోంశాఖ మోనటరింగ్ చేస్తుంది.

నేడే పింఛన్ల పంపిణీ

రాజమహేంద్రవరం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌దారులకు నూతన సంవత్సర కానుకగా ఒకరోజు ముందే అంటే మంగళవారమే పింఛన్లు అందజేస్తారని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లాలో 2,36,927 మందికి రూ.101 కోట్ల, 93లక్షల 56 వేలు పంపిణీ చేస్తారన్నారు. 9041 క్లస్టర్ ఏరియాలో 5158 మంది పీడీ వోలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పింఛనుదారులు గమనించాలన్నారు.

బూరుగుపూడిలో రేవ్ పార్టీ కలకలం
18 మంది అరెస్టు

ఆక్వా రైతులకు నాబార్డు రుణాలు
సీజీఎం గోపాల్

- లోపలి పేజీల్లో

నలుగురు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

రాజమహేంద్రవరం రూరల్/సీతానగరం/బిక్కవోలు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పంచాయతీ నిధుల దుర్వినియోగం చేసిన వారి విషయంలో ఉపేక్షించే పరిస్థితి ఉండదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.పంచాయతీల పరిధిలో శానిటేషన్ నిర్వహణ,విధుల్లో అలసత్వం, పన్నుల వసూళ్లపై నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ, తదితర అంశాల ఆధారంగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. బిక్కవోలు మండలం తొస్సిపూడి పంచాయతీ కార్యదర్శి డి.విజయరాజు విధుల్లో అలసత్వంగా ఉండడంపై ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు విచారణ అనంతరం విజయరాజును సస్పెండ్ చేశారు. సీతానగరం మండలం రఘుదేవపురం (పూర్వపు కార్యదర్శి) కేఎస్.రాజశేఖర్‌ను నిధుల దుర్వినియోగంపై సస్పెండ్ చేశారు. పన్నుల మొత్తంలో దుర్వినియోగం చేయడంపై పొరుగు సేవల సిబ్బంది టి.లాల్‌కుమార్‌ను విధుల నుంచి తొలగించి, పంచాయతీ బిల్ కలెక్టర్ వై అర్జునుడును సస్పెండ్ చేశారు. కడియం మండలం దుళ్ల(ప్రస్తుతం చినకొండేపూడి) పంచాయతీ కార్యదర్శి బి.సరోజారాణి విధుల్లో నిర్లక్ష్యం కారణంగా సస్పెండ్ చేశారు. తాళ్లపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఈఎస్ రామలక్ష్మి తప్పుడు జనన ధ్రువీకరణ జారీ చేయడంపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు విధుల నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. తొస్సిపూడి పంచాయితీ సెక్రటరీ డి.విజయరాజు స్థానంలో ఇన్‌చార్జిగా ఊలపల్లి గ్రేడ్ 5 పంచాయితీ కార్యదర్శి ఎం.వీరబాబును నియమించినట్టు బిక్కవోలు ఎంపీడీవో వి.శ్రీనివాస్ తెలిపారు.



సమస్యలు వింటున్న కలెక్టర్ ప్రశాంతి

కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్‌కు 120 అర్జీలు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో వివిధ మండలాల నుంచి 120 అర్జీలు వచ్చాయి. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, డీఆర్‌వో టీ.సీతారామమూర్తి ,సీపీవో అప్పలకొండ, డీఎల్‌డీవోలు పి.వీణాదేవి, శివారెడ్డిలతో కలిసి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ విభ్యాగానికి 65 , పీఆర్ 19, పురపాలక 14, ఇతర శాఖలకు చెందిన అర్జీలు 22 స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు పరిష్కారం లభిస్తుందన్నారు.

రివ్యూ ఆంధ్రజ్యోతి Review 2024



ఏ ఎక్కడున్నావో.. 8 చూసుకో!

ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలిసినోడు గొప్పోడు.. దర్శకుడు త్రివిక్రమ్ అత్తారింటికిదారేది సినిమాలో రాసిన డైలాగ్ ఇది. ఈ ఏడాది ఆ డైలాగ్‌నే నిరూపించింది.. గతేడాది చంద్రబాబును జైలులో పరామర్శించి పొత్తు పెట్టుకుని తగ్గిన పవన్.. ఈ ఏడాది ఎన్నికల్లో నువ్వా నేనా అంటూ తలపడి.. కాచుకో జగన్ అంటూ శపథం చేసి మరీ గోదావరి జిల్లాల్లో వైసీపీని తుడిచిపెట్టేశారు.. కూటమిని విజయపతాకాన చేర్చారు.. పిఠాపురాన నెగ్గి డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఇక 2024 లో మిగిలింది కొన్ని గంటలే.. 2024 కలిపితే 8.. ఏ 8లో ఉన్నామో చూసుకునే సమయం వచ్చేసింది.. ఓటరు అనుకున్నది సాధించాడు.. కూటమిని గెలిపించాడు.. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే రెండు హామీలు నెరవేర్చింది. వైసీపీని జీరో చేసింది.. మద్యం పాలసీ మార్చింది.. ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టింది.. జిల్లా నలు దిక్కులా అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.ఒక్కసారి 12 నెలలు వెనక్కు వెళితే ఈ ఏడాది బాధకంటే ఆనందమే ఎక్కువ.. మరలిరాని క్షణాలు మననం చేసుకుందాం.. కొత్త ఏడాది 2025కి స్వాగతం చెబుదాం..

మరలిరాని క్షణాలు.. చెరిగిపోని జ్ఞాపకాలు

- చరిత్ర పుటల్లో 2024
- ఓటు విలువ చాటిన ఏడాది
- కూటమి విజయఢంకా
- శపథం చేసి గెలిచిన పవన్
- జిల్లాలో వైసీపీ జీరో
- మూడు మంత్రి పదవులు
- తుఫాన్‌లు.. విషాదాలు
- ఏడాదికి మిగిలింది గంటలే

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

కరిగిపోయే కాలంలో మిగిలిపోయే జ్ఞాప కాలు ఎన్నో ఉంటాయి. అందులో కొన్ని సంతోషాన్నిస్తే..మరికొన్ని విషాదాన్ని నింపుతాయి.. మరికొన్ని మనసును పిండేస్తే..ఇంకొన్ని భయాందోళనలకు గురిచేస్తాయి. ఇవన్నీ ఒక్క ఏడాది లోనే చోటు చేసుకుంటే అదే 2024. మరికొన్ని గంటల్లో చరిత్ర పుటల్లో కలిసి పోనున్న 2024 ఏడాది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు ఉగాది పచ్చడిలా అన్ని రకాల భావోద్వేగాలను పంచింది.ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తోన్న ప్రజాకంటక పాలనకు చరమగీతం పలికి తూర్పుగోదావరి జిల్లా ప్రజలను సంబరాలు చేసుకునేలా చేసిందీ ఏడాది.పిల్లాపాపలతో ప్రతి ఒక్కరూ రోడ్డెక్కి కూటమి విజయాన్ని తమ విజయంగా పండుగ చేసు కున్న ఈ ఏడాదిగా ప్రతి ఒక్కరిలో తీపి జ్ఞాపకాలు పంచింది. అటు అవ్వాతాతలకు పింఛన్ పెరిగి మోముపై చిరునవ్వులు పూయించగా, ఉచిత గ్యాస్ సిలిండర్ చేతికి అందడంతో పేద,మధ్య తరగతి ప్రజల్లో ఆనందాలు మిన్న ంటాయి.అటు ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో వర్షాలు, గోదా వరి,ఏలేరు వరదలతో ఉమ్మడి జిల్లా చిగురు టాకులా వణికి పోయింది.దారి తప్పిన పులులు రాజమహేంద్రవరం,ప్రత్తిపాడులో సంచరిస్తూ కొన్ని వారాలను జనాలను బెంబేలెత్తించింది ఈ ఏడాది లోనే.అటు సీజ్ ద షిప్ అన్న పవన్ వ్యాఖ్యలతో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పేరు మార్మోగి పోయింది. అదే సమయంలో సంచలనాత్మ కమైన వరుస హత్యలు,రక్తపుటేరులు పారిం చిన రోడ్డు ప్రమాదాలు.. జేబులు గుల్ల చేసే సిన సైబర్ నేరాలు ఉమ్మడి జిల్లాను కలవర పెట్టా యి. అటు అఖండ గోదావరికి ఇన్నేళ్లకు రూ.100 కోట్లు మంజూరై హేవలాక్ వంతెన రూపు మార్చు కోబోతుండడం, శుచి, శుభ్రతలో అన్నవరం ప్రసాదానికి జాతీయస్థాయిలో గుర్తింపు రావడం అందరినీ ఆనందపరిచాయి.



1 ఎంత సంతోషమో..



వైసీపీ ఐదేళ్ల పాలనకు విముక్తి కలిగించి ఉమ్మడి జిల్లా ప్రజలకు సాంత్వన చేకూర్చి సంతోషాన్ని మిగి ల్చిన ఏడాదిగా 2024 అందరికీ గుర్తుండి పోనుంది.పన్నుల వాత..ఛార్జీల మో త.. సోషల్ మీడియా పేరుతో అరెస్టులు.. ప్రజ ల వారసత్వ ఆస్తులు లాగేసుకునేలా లాండ్ టైట్లింగ్ యాక్ట్‌లతో ఉమ్మడి జిల్లా ప్రజలకు వైసీపీ కం టిపై కునుకు లేకుండా చేసింది. ఈ ప్రజాకంటక పాలనకు ఈ ఏడాది మేలో వచ్చిన అసెంబ్లీ ఫలితాలతో ఒక్కసారిగా ప్రజల్లో ఆనందం కట్టలు తెచ్చేకునేలా చేసింది. ఇన్నేళ్ల నరక యాతనకు ముగింపు పలికిందన్న సంతోషం ఉమ్మడి జిల్లాలో పెల్లుబికింది. మొత్తం అన్ని అసెంబ్లీ సీట్లలో వైసీపీ ఓడిపోవడంతో జిల్లాలో సంబరాలు మిన్నంటా యి. అటు కూటమి ప్రభుత్వం రాగానే ఎప్పుడూ లేని విధంగా వరుస నామినేటెడ్ పదవుల పందేరంతో ఉమ్మడి జిల్లాలో మూడు పార్టీల నేతలు,కార్యకర్తల్లో సంతోషం తొణికిసలాడింది. దాదాపు అన్ని నియోజకవర్గాలకు పదవులు దక్కడంతో నేతలు సంబరాలు చేసుకున్నారు.

2 అభివృద్ధి దిశగా..

అఖండ గోదావరి ప్రాజెక్టు కింద దాదాపుగా రూ.100 కోట్లు రాజమహేం ద్రవరానికి నిధులు మంజూరవడం గోదావరి వాసులను పులకరింపచేసింది. గోదావరిపై ఉన్న హేవ్‌లాక్ వంతెన ఆధునికీకరణకు అడుగులు పడడంతో పర్యాటక ప్రియులకు సంతోషం పం చింది.అన్నవరం ప్రసాదానికి జాతీయస్థాయిలో మరో సారి గుర్తింపు లభించిందీ ఈ ఏడాదిలోనే. సుచి,శుభ్రతలో భారత ఆహార ప్రమాణాల సంస్థ గుర్తింపు ఇవ్వడం భక్తులను ఆనందపరిచింది.

3 పింఛన్..పెంచెన్..

ఒక్కసారిగా పింఛన్ డబ్బులు పెరగ డంతో ఆయా వర్గాలు సంబరాలు చేసుకున్నాయి. సూపర్‌సిక్స్ పథకం అమల్లో భాగంగా దీపావళికి ఉచితగ్యాస్ సిలిండర్‌ను కూటమి ప్రభుత్వం అం దించడంతో మహిళల్లో ఆనం దం వెల్లివిరిసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రాతిపదికన వచ్చే ఏడాది ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేయడానికి ప్రభుత్వం అడుగులు వేస్తున్న విషయం తేల డంతో మహిళల ఆనందానికి అంతు లేకుండా పోయింది. మరోపక్క మద్యం దుకాణాలు బడా వ్యాపారుల చేతుల్లోనే ఉంటాయన్న నానుడికి చరమగీతం పాడి కూటమి ప్రభుత్వం లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాలను కేటాయించడంతో ఉమ్మడి జిల్లాలో అతి సామాన్యులు, పేదలకు జాక్‌పాట్ తగిలింది.



4 జీవితాల్లో పెను తుఫాన్

ఈ ఏడాది ఉమ్మడి జిల్లాకు సంతోషంతోపాటు దుఃఖాన్ని పంచింది. ప్రధానంగా ఎడతెరిపి లేని వర్షాలు, తుఫాన్‌లు ప్రజలను నానా ఇబ్బందులు పెట్టాయి. ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలు, గోదావరి, ఏలేరు వరదలైతే వారాల తరబడి ప్రజలను బెంబేలెత్తించాయి.ఒక్క ఏలేరు వరద ధాటికే రూ.172 కోట్ల నష్టం వాటిల్లినట్టు లెక్కగట్టారు. కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు మరణం ఎందరినో కలచివేసి విషాదంలోకి నెట్టింది.

5 ఎంత విషాదమో..

ఈ ఏడాది సంచలనాత్మక హత్యలు, ఇతర నేరాలు, రోడ్డుప్రమాదాలు, సైబర్ నేరాలు ఉమ్మడి జిల్లాలో ఎంతో విషాదం నింపాయి.ప్రధానంగా దీపావళి రోజు కాజులూరు మండలం శల పాక లో చోటుచేసుకున్న మూడు హత్యలు ఉమ్మడి జిల్లాను ఉలిక్కిపడేలా చేశాయి.ఆ తర్వాత డిసె ంబరులో సామర్లకోట మండలం వేట్ల పాలెంలో మూడు హత్యలు మళ్లీ భయ పెట్టా యి.ఈ రెండు నేరాల్లోను కత్తులు, గునపా లతో ప్రత్య ర్థులను పొడిచి చంపిన తీరు ప్రత్యర్థులు నేర స్వభావాన్ని చూపింది. రాజమ హేంద్రవరం సమీపంలో రేవ్‌పార్టీ వ్యవహారం బయటపడ డంతో అంతా ఉలిక్కిపడ్డారు. మారే డు మిల్లిలో విహారయాత్రకు వచ్చి జలపాతంలో ఏలూరుకు చెందిన ముగ్గురు వైద్యవిద్యార్థినులు గల్లంతై ఆ తర్వాత చనిపోవడం తీవ్ర విషాదం నింపింది. వివిధ రోడ్డు ప్రమాదాల్లో ఉమ్మడి తూర్పుగోదా వరి జిల్లాలో సుమారు 800 వరకూ మృత్యువాత పడడం ఆయా కుటుంబాల్లో వేదన మిగిల్చింది.

ఏ నెలలో ఏం జరిగిందంటే..

జనవరి 6: దివాన్‌చెరువు గైట్ క్యాంపస్‌లో రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.జనవరి 25: ఉమ్మడి తూర్పు జిల్లాలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పర్యటించి చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మరణించిన కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. జనవరి 30:రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరులో టీడీపీ అధినేత చంద్రబాబు రా..కదలిరా సభనిర్వహించారు.లక్షలాది జనం తరలివచ్చారు.

ఫిబ్రవరి 12: అల్లూరి జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం సమీపంలోని సీతపల్లి వాగులో పడి రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు.ఫిబ్రవరి 27: ప్రత్తిపాడు సమీపంలో పాదాలమ్మ గుడివద్ద లారీడ్రైవర్లపై ఆర్టీసీ బస్సు దూసుకెళ్లింది. నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు.

మార్చి 12:ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరారు.మార్చి 25:కాకినాడ సాగరతీరంలో ఇండో-యుఎస్ఏ నావికాదళ విన్యాసాలు జరిగాయి. మార్చి 30: పిఠాపురంలో జనసేన అధినేత పవన్ తొలిరోజు ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు.

ఏప్రిల్4: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో విజయవంతంగా ప్రజాగళం సభ నిర్వహించిన టీడీపీ అధినేత చంద్రబాబు.. ఏప్రిల్ 11: అమలాపురం,పి.గన్నవరంల్లో చంద్రబాబు,పవన్ పర్యటన ఏప్రిల్ 19:వాడపల్లి వెంకన్న కల్యాణం.

మే 7: రాజమహేంద్రవరంలో టీడీపీ, బీజేపీ, జనసేన సభ.. హాజరైన మోదీ, పవన్, లోకేశ్. మే 13: ఓటెత్తిన జనం.. కోనసీమలో 82.61 శాతం, కాకినాడలో 74.24,తూర్పున 79.43 శాతం పోలింగ్.మే 14:మే 21: కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందారు.మే 28:అనారోగ్యంతో సంపర మాజీ ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లిఅబ్బాయిరెడ్డి మృతి చెందారు.

జూన్ 4: కూటమిదే విజయం. గోదారి ఓట్ల వరదలో ఫ్యాన్ గల్లంతు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉమ్మడి తూ.గో.జిల్లాలో 22 సీట్లలో వైసీపీ ఘోర పరాజయం.జూన్ 12: మూడు జిల్లాలకు ముగ్గురు మంత్రులు..డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్, కేబినెట్‌లో దుర్గేష్, సుభాష్‌లకు చోటు . జూన్ 20: ప్రొటెం స్పీకర్‌గా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరికి అసెంబ్లీలోగౌరవం కల్పించారు.

జూలై 1: కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పెంచిన పింఛన్లను పిఠాపురంలో ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్. జూలై 3: పిఠాపురంలో భూమి కొన్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

ఆగస్టు 5: కొవ్వూరు మండలం కుమారదేవంలో నూట 150ఏళ్ల చరిత్ర కలిగిన సినిమా చెట్టు కూలింది.ఆగస్టు 16: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్నక్యాంటీన్లు పునఃప్రారంభం

సెప్టెంబరు 5: వరదలతో ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక...కోనసీమకు వరద ముప్పు..పంపా రిజర్వాయర్‌కు పోటెత్తిన వరద. సెప్టెంబరు 8:రాజమహేంద్రవరం రిజర్వు ఫారెస్టులో చిరుత సంచారం.సెప్టెంబరు 11 : ఏలేరు వరద ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

అక్టోబరు 19: జనసేనలో చేరిన ముద్రగడ పద్మనాభం కుమార్తె బార్లపూడి క్రాంతి. అక్టోబరు 22: ఆర్థిక ఇబ్బందులతో కోనసీమ జిల్లా అంబాజీపేటలో దంపతుల ఆత్మహత్య

నవంబరు 1: ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉచిత గ్యాస్ బుకింగ్ ప్రారంభం. కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాకలో ముగ్గురు దారుణ హత్యనవంబరు 9:రుడా ఛైర్మన్‌గా బీవీఆర్ చౌదరి..రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కుడుపూడి సత్తిబాబు.నవంబరు 12: వైసీపీకి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీవ్‌కృష్ణ రాజీనామా.

డిసెంబరు 4: విలీన మండలాల్లో స్వల్ప భూప్రకంపనలతో బెంబేలెత్తిన ప్రజలు.డిసెంబరు 4: సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా ఉన్న పెందుర్తి వెంకటేశ్‌కి తొలిసారి క్యాబినెట్ హోదా కల్పించారు.డిసెంబరు 9: ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పీడీఎఫ్ అభ్యర్థి గోపిమూర్తి గెలుపు డిసెంబరు 12: రాజమహేంద్రవరం నుంచి ఢిల్లీకి విమానం సర్వీసులు..

కాకెత్తిన కాకినాడ 6

ఈ ఏడాదిలో ఒకే ఒక్క మాట ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కాకినాడ పేరు మార్మోగేలా చేసింది. అదే స్టెల్లా నౌక.బియ్యం లోడింగ్ కోసం వచ్చిన నౌకలో రేషన్ బియ్యం పట్టుబడడంతో డిప్యూటీ సీఎం పవన్ కాకినాడకు వచ్చి సీజ్ ద షిప్ అన్నారు.ఈ డైలాగ్ విపరీతంగా వైరల్ అయిందీ.దీనికి తగ్గట్టుగా కాకినాడ పోర్టు చరిత్రలో ఎప్పుడలేని విధంగా ఏకంగా 50 రోజులకు పైనే షిప్ నిలిచిపోవడం రాష్ట్ర వ్యాప్తంగా కాకినాడ పేరును మార్మోగేలా చేసింది. అటు రేషన్ బియ్యం స్మగ్లింగ్ వ్యవ హారంలోను కాకినాడ పోర్టు పేరు మోతె క్కింది.ఇక్కడి నుంచి విదేశాలకు తరలి పోయిన పేదల బియ్యం అంశం కొన్ని వారాలపాటు చర్చనీయాంశంగా మారింది.కాకినాడ సీపోర్టులో వాటాలను వైసీపీ నాయకులు గన్ పెట్టి బెదిరించి రాయించేసుకు న్నారన్న కేవీరావు ఫిర్యాదుతో మరోసారి తూర్పుగోదావరి జిల్లా పేరు చర్చనీయాంశం అయ్యేలా చేసింది.



వావ్ అనిపించేలా 7

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను అనేక మంది దేశరాజధాని ఢిల్లీకి వివిధ పనులపై వెళతారు.కానీ జిల్లా నుంచి నేరుగా విమానం లేదు. కానీ 2024 ఏడాది జిల్లావాసులకు ఆ లోటు తీర్చే సింది. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా ఢిల్లీకి ఇండిగో డిసెంబర్ నుంచి సర్వీ సులు ప్రారంభించింది. ఒకరకంగా జిల్లా ప్రజలకు ఇది తీపికబురు. అటు కాకినాడలో కొత్త ఎయిర్ పోర్టు, తుని-అన్నవరం మధ్య ఎయిర్‌పోర్టు లేదా ఎయిర్ స్ట్రిప్ నిర్మాణం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో సర్వత్రా విమాన ప్రయాణి కులకు కిక్ ఇచ్చి వావ్ అనిపించింది. కాకినాడలో డిసెంబర్‌లో నకిలీ పిస్టల్‌ను గురిపెట్టి ఓ జ్యూయలరీ దుకా ణంలో బంగారం చోరీ చేసి పారిపోతున్న నిందితుడిని పోలీసులు సినిమా ఫక్కీలో ఛేజ్ చేసి పట్టుకుని వావ్ అనిపించుకున్నారు.అన్నవరం లోను ఇలాగే బంగారంతో పారిపోతున్న ఓ నిందితుడిని స్థానికులు వెంబడించి పట్టుకున్నారు.



భయపెట్టిన పులులు.. 8

ఈ ఏడాది పులుల సంచారం ఉమ్మడి జిల్లా ప్రజలకు కంటిపైకునుకు లేకుండా చేశాయి. సెప్టెంబరులో రాజమహేంద్రవరం దివాన్‌చెరువు సమీపంలో పులి అడుగు జాడలు రాజమ హేంద్ర వరం వాసులను బెంబేలెత్తించాయి. కొన్ని వారాల పాటు పులి సంచారం ప్రజలను పరు గులు తీయించింది. బయటకు వస్తే ఏమవు తుందోననే భయంతో బిక్కుబిక్కుమన్నారు. ఆ పులి ఏమైందో తెలియదు కానీ..ఆ తర్వాత డిసెంబరులో ప్రత్తిపాడులో పులి సంచారం ప్రచారం జిల్లాను వణికించింది.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

దివ్యాంగులు అన్నిరంగాలలో ప్రతిభ చాటాలి

● రాష్ట్ర మంత్రి దుర్గేష్ ● ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



నిడదవోలులో దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీకి రిబ్బన్ కట్ చేస్తున్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నేటి పోటీ ప్రపంచంలో దివ్యాంగులు అన్ని రంగాలలోను తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం నిడదవోలు పట్టణంలోని జ్యోతి ర్మయి దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 65వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తుంద న్నారు. దివ్యాంగులకు సరైన ప్రోత్సాహాన్ని అందిస్తే వారు సాధించలేనిదంటూ ఏదీ లేదని ఏదైనా సాధించ గలుగుతారని అన్నారు. అనంతరం పలువురు దివ్యాంగులకు వీల్‌ఛైర్స్, ట్రై సైకిళ్ళు అందజేశారు. కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్‌ఛైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, జనసేన పార్టీ అధ్యక్షుడు రంగా రమేష్, నీలం రామారావు పాల్గొన్నారు.

కొవ్వూరు డివిజనల్ పీజీఆర్ఎస్‌కు 7 ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత.

కొవ్వూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): డివిజనల్‌స్థాయి పి.జి.ఆర్.ఎస్‌లో స్వీకరించిన ఫిర్యాదులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదారులకు సత్వర న్యాయం అందజేయాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అధికారులకు సూచించారు. సోమవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ స్థాయి పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి 7 ఫిర్యాదులు స్వీకరించామన్నారు. పారిశుధ్యం మెరుగుపర్చాలని, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, పింఛను ఇప్పించాలని, ఎఫ్‌పి షాప్ ఇప్పించాలని ఫిర్యాదులు అందజేశారన్నారు. ఆర్డీవో సుస్మిత మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్‌లో స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో సోమవారం పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం జరుగుతుందని, అక్కడ పరిష్కారంకాని సమస్యలను డివిజన్, జిల్లాస్థాయిలో ఫిర్యాదులు అందించి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో కె.రవివిక్రమ్, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని 9 మండల కేంద్రాలలో 13 ఫిర్యాదులు స్వీకరించామన్నారు. చాగల్లు 3, దేవరపల్లి 2, గోపాలపురం 2, కొవ్వూరు 1, నిడదవోలు 2, పెరవలి 1, తాళ్ళపూడి 1, ఉండ్రాజవరం 1 ఫిర్యాదును స్వీకరించామన్నారు.

సమైక్యంగా గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలి

● ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వంక రవీంద్ర

పెరవలి, డిసెంబరు30 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని ఎన్నికల అ నంతరం అందరూ సమైక్యంగా గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాద్ పేర్కొన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు కార్చెర్ల ప్రసాద్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వంక రవీంద్ర మాట్లాడుతూ గ్రామస్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ గ్రామస్థాయి అధికారులు ఆయా పార్టీల నాయకులు సమైక్యంగా ఉండి ఏ సమస్య ఉన్నా పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. మండలస్థాయి అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లినపుడు స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలతో మమేకమై ఆయా పథకాల వివరాలను వారికి తెలియజేయాలని తద్వారా ఆ పథకాలు ద్వారా గ్రామంలోని ప్రజానీకం లబ్ది పొందే వీలుందన్నారు. ఈ సందర్భంగా అన్నవరప్పాడులో గల వాటర్ ప్లాంట్ గత కొంత కాలంగా మూతపడి గ్రామంలో తాగునీటి కొరత ఏర్పడిందని ఆ గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఈ విషయమై ఎంపీడీవోను, ఎమ్మెల్సీ రవీంద్ర ప్రశ్నించగా గ్రామంలో కొన్ని సమస్యలు కారణంగా దాని మరమ్మతులు చేయించలేదని చెప్పడంతో ఆయనపై వంక రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆయాశాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలను సభలో తెలిపారు. ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ అచ్యుత కుమారి, జెడ్పీటీసీ రామాంజని పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షాని బర్తరఫ్ చేయాలి



నిరసన తెలియజేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

కొవ్వూరు, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్య లు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంబూరి శ్రీమన్నారాయణ డిమాండ్ చేశారు. పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేడ్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో గోదావరి ఇసుక కార్మిక సంఘం అధ్యక్షులు చీర అప్పారావు, బి.రామకృ ష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం, ఆల్ ఇండియా కిసాన్ మజ్దూర్ సంఘ్, భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు ఇ. మల్లిక, జె. సత్తిబాబు, కె. జోజి, పి.వి. నాయుడు పాల్గొన్నారు.

రీ సర్వేలో లోపాలను సవరిస్తాం

● రెవెన్యూ సదస్సులలో అధికారులు

నల్లజర్ల, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): రీ సర్వేలో ఏర్పడిన లోపాలను సవరిస్తామని ఇన్ చార్జి తహసీల్దార్ యస్వియస్ నాయుడు అన్నారు. సోమవారం రిసర్వే జరిగిన గ్రామాలు అనంతపల్లి, వీరవల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేపై రైతులు ఆందోళన చెందవద్దని,పాత వైబ్ ల్యాండ్ ప్రకారం రైతుల భూములను సరిచేస్తామన్నారు. భూ విస్తీర్ణం తగ్గిన, ఆన్‌లైన్‌లో భూమి వివరాలు లేకపోయిన తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో వీఆర్వో సీత, రైతులు పాల్గొన్నారు.

రీ సర్వేపై అవగాహన కలిగిఉండాలి

ఉండ్రాజవరం: రైతులు తమ భూముల రీ సర్వేపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ ఎ.కనకదుర్గ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సత్యవాడ గ్రామంలో ఏపీ రీ సర్వే కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ భూములకు సంబంధించి రీసర్వే కార్యక్రమంలో సత్యవాడ గ్రామం పైలెట్ గ్రామంగా ఎంపికైందన్నారు. రైతులతో ఈ సందర్భంగా జనవరి 2వ తేదీన గ్రామసభ జరుగుతుందని ఆమె వివరించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ జి. శ్రీనివాసరావు, రిసర్వే డిటీ ఎమ్. హరిప్రసాద్, సచివాలయ సర్వేయర్లు, వీఆర్వో లక్ష్మీనరసమ్మ, రైతులు పాల్గొన్నారు.

గోపాలపురం: మండలంలోని కరిచర్లగూడెం సచివాలయంవద్ద సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 12 ఫిర్యాదులు అందినట్లు ఆర్ఐ సునీత తెలిపారు. అదే గ్రామం నుంచి 150/1ఏ1 పై గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్ర మంలో వీఆర్వోలు మురళీ, రాంబాబు, కాశీం, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముగ్బుల్ భాష, వేముల నాగరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా ర్యాలీ

తాళ్లపూడి: మండలంలోని కుకునూరు సచివాలయం పరిధిలో వీరభద్రపురంలో రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు త్వరలో జరుగనుందని డిప్యూటీ తహసీల్దార్ భారతి తెలిపారు. గ్రామంలోని ఆ ప్రాంత రైతులకు అవగాహన కల్పిస్తూ రెవెన్యూ సిబ్బంది సోమవారం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ సత్యన్నారా యణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి నెలాఖరు వరకూ రీ సర్వేలో రికార్డుల పరిశీలన, రైతు సమావేశాలు ఏర్పాటుచేసి డ్రోన్ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవగాహనా ర్యాలీ కార్యక్రమంలో పలు గ్రామాల వీఆర్‌వోలు, సచివాలయ సర్వేయర్లు కూటమి నాయకులు నామన పరమేశ్వరరావు పాల్గొన్నారు.

ఖండవల్లిలో అవగాహన ర్యాలీ

పెరవలి: భూముల రీ సర్వే ద్వారా ఆయా గ్రామాల్లో రైతులకు సంబంధించిన సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ అచ్యుత కుమారి పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు రీ సర్వే పై పెరవలిలో గ్రామస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగవేణి, ఉపసర్పంచ్ అతికాల వెంకట రామకృష్ణమ్మ, పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, ఆర్‌ఐ పావని, వీఆర్‌వోలు పాల్గొన్నారు.





నల్లజర్ల: అనంతపల్లిలో రీ సర్వేపై అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది, ఉండ్రాజవరం ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిన వైసీపీ

● సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు పట్టణంలో ఏడుగురుకి రూ.3,32,650లు మంజూరయ్యాయి. మద్దిపట్ల వెంకన్నబాబుకి రూ.67,774లు, ర్యాలి హనుమంతరావుకి రూ.29, 300లు, దుద్దుపూడి నాగమణి రూ. 97,620లు, గోరింట అన్నపూర్ణ రూ. 29,956లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత దఫదఫాలుగా ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న పేద ప్రజలకు ఆరోగ్యానికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థికంగా చేయూతనందించామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైన రూ.29,85,436లు 30 మంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని చెక్కులు, స్వీట్స్ పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, సూరపనేని చిన్ని, జనసేన ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే టి.వి. రామారావు, సూర్యదేవర రంజిత్, అర్జిల్లి రామకృష్ణ, పెనుమాక జయరాజు, ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ పాల్గొన్నారు. కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏపీటీఎఫ్ 2025 సంవత్సర డైరీ, క్యాలెండర్‌లను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డీడీరావు, ప్రధాన కార్యదర్శులు ఎస్.కె.సలీం, ఐ.సూర్యనారాయణ, ఎస్.కె. జాని, అనితాజ్యోతి, ఆర్.వీరాస్వామి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

తాళ్లపూడి: మండలంలోని పలు గ్రామాలలోని బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో ముప్పిడి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చి తరువాత పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొనే వైద్య ఖర్చులకు సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందించి ఆదుకోవాలని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆలోచనలతో బాధితులకు వైద్య ఖర్చులు మంజూరు చేసి ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వేగేశ్వరపురం గ్రామంలో బాధితుడు దూసనపూడి గణేశ్వరరావుకు, తాడిపూడి, పోచవరం, పెద్దేవం గ్రామాలలోని 7గురు బాధితులకు 14లక్షల 64 వేల 203 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందించారు. జి వెంకటప్రసాదు, నామన పరమేశ్వరరావు, కాకర్ల సత్యేంద్ర, చలపాటి ప్రకాష్, అనపర్తి ప్రసాదు, కైగాల శ్రీనివాస్, ఇందుగుల రామకృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ

కొవ్వూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందజేస్తున్నట్లు కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ తెలిపారు. కొవ్వూరు పురపాలక సంఘ పరిధిలో ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషియన్‌లు, ఏసీ రిపేరు, గీజర్ రిపేరు, రిఫ్రిజిరేషన్, వాషింగ్‌మిషన్, బ్యూటీషన్, ఫ్యూరిఫైర్, బిల్డింగ్ మేస్త్రి, పెయింటర్ తదితర సేవలకు పురుషులు, స్త్రీలకు ఎన్ఎస్‌డీఎస్ ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి సర్టిఫికెట్‌తోపాటు అర్హత పొందిన వారికి హోం ట్రియాంగిల్ ప్లాట్‌ఫారంలో ఆన్‌బోర్డు చేయటం ద్వారా జీవనోపాధి కల్పింస్తామన్నారు. ఆశక్తి గల అభ్యర్థులు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పాన్‌కార్డు, బార్యపేరు, సంఘం పేరు, కోడ్ నంబర్లతో జనవరి 3న కొవ్వూరు పురపాలకసంఘంలో మెప్మా విభాగంలో వివరాలునమోదు చేయించుకోవాలన్నారు.

బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా వరప్రసాద్

చాగల్లు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా నెలటూరుకు చెందిన తాళ్ళూరి వరప్రసాద్‌ను ఏకగ్రీవరంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పటిష్ఠతకు కృషిచేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందేలా పనిచేస్తానన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి వెనుకాడబోమని అన్నారు. నాయకులు నూతన అధ్యక్షుడిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

చాగల్లు, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ లీగ్ క్రికెట్ పోటీలు చాగల్లులో ఉత్సాహంగా జరుగుతున్నాయి. నాక్ అవుట్ పద్ధతిలో జరిగే ఈ పోటీలలో సుమారు 30కి పైగా జట్లు పాల్గొంటున్నాయి. సోమవారం మూడు మ్యాచ్‌లు జరగ్గా నెలటూరు ఆర్ఆర్ టీమ్‌పై యశ్వంత్ ఎచీవర్స్ టీమ్ 21 పరుగులతో విజ యం సాధించింది. పెద్దేవం జట్టు వీరబాబు 11 జట్టుపై 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. పశివేదల గల్లీ బాయ్స్ టీమ్‌పై విరాట్18 జట్టు 34 పరుగుల తేడాతో విజయం సాధించిం ది. రోజుకు మూడు మ్యాచ్‌లు వంతున పోటీలు జనవరి 8 వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

భారతీయ సనాతన ధర్మం గురించి తెలియజేయాలి

● శ్రీమాతా సేవా ట్రస్టు చైర్మన్ సి.వి.జి. శాస్త్రి



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యం

కొవ్వూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : భారతీయ సనాతన ధర్మం గురించి అందరికీ తెలియజేస్తే భారతదేశం గొప్పతనం అర్థమవుతుందని శ్రీమాతా సేవా ట్రస్టు చైర్మన్ సి.వి.జి.శాస్త్రి అన్నారు. కొవ్వూరు అల్లూరి బాపినీడు, పెండ్యాల రంగారావు డిగ్రీ కళాశాలలో సోమవారం శ్రీమాతా సేవా ట్రస్టు ఆధ్వర్యంలో భారతీయ సనాతన ధర్మ పరిరక్షణలో స్త్రీ పాత్ర, బాధ్యత అనే అంశా లపై విద్యార్థినులకు చర్చా పోటీలు నిర్వహించారు. కళాశాల ఫౌండర్ ప్రిన్సిపాల్ నందిగం వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉంటే అన్ని ధర్మాలు పాటిస్తారన్నారు. చిన్న కుటుంబాలలో పెద్దలు పిల్లలకు సరైన ధర్మాలను గూర్చి తెలియజేయాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రామ్మోహన్ మాట్లాడుతూ చర్చలలో పాల్గొనడం వలన విద్యార్థులలో అవగాహన పెరుగుతుందన్నారు. చర్చాగోష్ఠికి న్యాయ నిర్ణేతలుగా సి.వి.జి శాస్త్రి, జి.బి.వి సుబ్రహ్మణ్యం, చామర్తి రమాదేవిలు వ్యవహరించారు. 18 మంది విద్యార్థులు చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చాగోష్ఠిలో ప్రథమ బహుమతి ఆర్.ఎస్.శైలజకు రూ.800లు, ద్వితీయ బహుమతి సిహెచ్ దీక్షిత రూ.600లు, తృతీయ బహుమతి టి. ప్రసన్న రూ.400లు, కన్సోలేషన్ బహుమతులు ఇద్దరికి రూ.200ల చొప్పన అందజేశారు. చర్చాగోష్ఠిలో పాల్గొన్న మిగిలిన విద్యార్థులకు కళాశాల ఫౌండర్ ప్రిన్సిపాల్ ఒక్కొక్కరికి రూ.200ల చొప్పన అందజేశారు. ఈ కార్యక్రమంలో మాతా సేవా ట్రస్టు ట్రస్టీ డా. నందూరి నారాయణ, డా. ఎల్లాప్రగడ రమేష్, నందూరి శరత్, అధ్యాపకులు డి. రామలింగేశ్వర రావు, పి. మురళీధర్, బి. శ్రీనివాస్, వి.రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

'బాలిక కుటుంబానికి రక్షణ కల్పించాలి'



పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొవ్వూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో అరెస్టు అయిన పాస్టర్ కుటుంబ సభ్యులు బాధిత కుటుంబంపై దాడులకు తెగబడుతున్నారని బాలిక కుటుంబానికి చట్టపరంగా రక్షణ కల్పించాలని ధన్వంతరీ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ అన్నారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో దాడి చేయనున్నట్లు సోమవారంజిల్లా ఎస్పీ కార్యాలయం, కొవ్వూరు పట్టణ పోలీస్‌స్టేషన్‌లలో వినతిపత్రాలు అందజేశారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ డిసెంబరు 25వ తేదీన క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని సాకు చెప్పి ఒంటరిగా ఉన్న బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో అరెస్టు అయిన పాస్టర్ కుటుంబ సభ్యులు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని దాడి చేసే అవకాశాలు ఉన్నా యని, రక్షణ కల్పించాలని కోరారు. పాస్టర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, చిట్టాబత్తుల నాగబాబు, జిల్లా అధ్యక్షుడు మేడూరి వీర్రాజు, తణుకు సూర్య, నందనపల్లి సత్యనారాయణ, కందికొండ అనంత, ర్యాలి సత్తిరాజు, కరాచి శ్రీను, చింతలపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి



దుద్దుకూరులో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

దేవరపల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని, స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టీకే.విశ్వేశ్వరరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరపల్లి మండలం దుద్దుకూరులో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సంతాప సభ జరిగింది. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు టీకే.విశ్వేశ్వరెడ్డి, నియోజకవర్గ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ భారత దేశానికి ప్రధానమంత్రిగా దేశాభివృద్ధితోపాటు అనేక సంస్కరణలు చేపట్టారని అన్నారు. భారత దేశంలో మొదటిగా ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి అమలుచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి దేశానికి తీరనిలోటన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి వెలగా రామకృష్ణ, గోపాలపు రం నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ మార్టిన్ లూథర్, ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లా మాజీ అధ్యక్షుడు మహ్మద్ రఫీఉల్లాబే గ్, నాయకులు ఉడయార్, ఎం.శారద, కాకర్ల శ్రీహరిబాబు, పాలకుర్తి ప్రభాకర్ చౌదరి, గుత్తికొండ సూరిబాబు, చిన్నబ్బాయి, గంగారావు పాల్గొన్నారు.

'కులగణన జాబితా సవరణ గడువు పొడిగించాలి'



కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మితకు వినతిపత్రం అందజేస్తున్న దళిత నాయకులు

కొవ్వూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : షెడ్యూల్డ్ కులాల జాబితాలో సవరణ చేసుకోవడానికి గడువు పొడిగించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గెడ్డం వినోద్ డిమాండ్ చేశారు. సోమవారం కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మితకు వినతిపత్రం అందజేశారు. వినోద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వలంటీర్లు చేపట్టిన కులగణన జాబితాలలో సరైన సమాచారం అందించకుండా తప్పులు నమోదు చేశారన్నారు. వలంటీర్లు పారదర్శక సమాచారం అందించకుండా అనేక పొరపాట్లు రూపొందించారన్నారు. దీనివలన ఎస్సీ, ఎస్టీ ఏబీసీడీ వర్గీకరణ అందుకునే పేద ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. జాబితాలో సవరణ చేసుకోవడానికి 5 రోజులు మాత్రమే గడువు ఇచ్చారని, గ్రామాలలో టాంటాం కూడా వేయించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను సరిచేయడానికి సవరణ గడువు పొడిగించాలని కోరారు. కొడమంచిలి రమణ, ముప్పిడి దానియేలు. జె. లోకృపతి తదితరులు పాల్గొన్నారు.

కులగణన జాబితాలలో తప్పులు నమోదు

షెడ్యూల్డ్ కులాల గణనకు సంబంధించి ప్రతిఒక్కరూ సచివాలయాల్లో తమ పేర్లు సరిచూసుకోవాలని టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి పెనుమాక జయరాజు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమీషన్‌ను నియమించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఎస్సీలలో ఉపకులాలకు సామాజిక న్యాయం చేసేందుకు దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15004 గ్రామ, వార్డు సచివాలయాలలో ప్రచురించిన కులగణన జాబితాలు తప్పులు తడకగా ఉన్నాయన్నారు. వర్గీకరణ కులాల వారీగా సంఖ్య ప్రకారం గణాంకాలు సేకరించటం వలన న్యాయం జరగదన్నారు. కులగణన జాబితాలలో తప్పులు సరిచేసుకోవడానికి డిసెంబరు 31వ తేదీ గడువు ఇచ్చిందని రాష్ట్ర వ్యాప్తంగా దళితులంతా సచివాలయాలకు వెళ్లి తమ పేర్లు సరిగ్గా ఉన్నాయా లేదా సరిచూసుకోవాలన్నారు.

నేడు దేవరపల్లిలో విద్యుత్ అంతరాయం

దేవరపల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): దేవరపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం 7గంటల నుంచి 2.30వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలన్నారు. దేవరపల్లి ఇండస్ట్రీయల్ ఫీడర్, 11కేవీ అచ్చెయ్యపాలెంలోనూ 7నుంచి 11గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని నిడదవోలు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు.

నేడు పింఛన్ల పంపిణీ

గోపాలపురం, డిసెంబరు 30(ఆంధ్ర జ్యోతి): ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధమయ్యాయని ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో డీఎస్ఎస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 18గ్రామ పంచాయతీల్లో 32గ్రామాలకు సంబంధించి 9059 మందికిగానూ రూ.3కోట్లు 85లక్షల 48,500లు పంపిణీకి సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 31 మంగళవారం పింఛన్ల పంపిణీకి 176 మంది సచివాలయ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పింఛన్ల పంపిణీ పర్యవేక్షణ కోసం మూడు గ్రామాలకి ఒక మండల స్థాయి అధికారిని నియమించినట్లు ఆయన తెలిపారు. గత నెలలో ఆయా గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు 7గురికి వితంతు పింఛన్లు మంజూరయ్యాయన్నారు. వారిలో గోపాలపురం 2, సగ్గొండ 1, గంగోలు 2, చిట్యాల 1, జగన్నాధపురంలో 1కి మొత్తం ఏడుగురికి నూతన పింఛన్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు.

చాగల్లు : నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు మంగళవారం పంపిణీ చేయను న్నట్లు ఎంపీడీవో ఆర్.శ్రీదేవి తెలిపారు. మండలంలోని 13 గ్రామాల్లోను ఆయా సచివాలయ సిబ్బంది సహాయంతో మండలస్థాయి అధికారుల పర్యవేక్షణలో పెన్షన్లు సొమ్ము నగదు రూపంలో చెల్లించడానికి ఏర్పాట్లు చేశామని చెప్పారు.

సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకోవాలి : సీఐ తిలక్

నిడదవోలు, డిసెంబరు 30 (ఆంధ్ర జ్యోతి): నూతన సంవత్సర వేడుకలను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని డిసెంబరు 31వ తేదీ రాత్రి యువత ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని నిడదవోలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వి.జి. తిలక్ హెచ్చరించారు. సోమవారం నిడదవోలులోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రత్యేక నిఘా కొనసాగుతుందని నూతన సంవత్సర వేడుకల పేరుతో మహిళలతో అశ్లీల నృత్యాలు చేయిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. ముఖ్యంగా యువత డిసెంబరు 31 పేరుతో అర్ధరాత్రి బైక్‌లకు సైలెన్సర్లు తీసి తోటి వారికి ఇబ్బంది కలిగిస్తే అట్టివారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

నేడు ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

పెరవలి: కొత్త సంవత్సరం రానున్న సందర్భంగా ఈ నెల 31వ తేదీ రాత్రి పది గంటల నుంచి 1వ తేదీ ఉదయం 5 గంటల వరకు అన్ని ప్రధాన కూడళ్లిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌తోపాటు వాహనాలు తనిఖీలు చేస్తామని ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్నం దున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి పోలీసులకు సహకరించాలన్నారు. రోడ్లపై ట్రాఫిక్ జామ్‌చేసి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు.

ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీకి యత్నం



ఏటీఎం యంత్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ సతీష్‌కుమార్

గోపాలపురం, డిసెంబరు 30(ఆంధ్ర జ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి ఎస్‌బీఐ ఏటీఎంను రాయితో పగలగొట్టి చోరీకి ప్రయత్నించినట్లు ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఎస్‌బీఐ బ్యాంకులో ఉన్న ఏటీఎం ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించారని అన్నారు. ఏటీఎం యంత్రాన్ని రాయితో పగలగొట్టి పరారయ్యారని అన్నారు. బ్యాంక్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

లారీని ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు

దేవరపల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎదురుగా వెళుతున్న లారీని వెనుక నుంచి ప్రైవేటు ట్రావెల్‌బస్సు ఢీకొనడంతో ముందు భాగం పూర్తిగా ధ్వంసమైనట్లు పోలీసులు తెలిపారు. విశాఖపట్నం నుంచి గుంటూరు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్‌బస్సు దేవరపల్లి సమీపంలో ఎదురుగా వెళ్తున్న లారీని వెనుక నుంచి ట్రావెల్ బస్సు ఢీకొంది. దీంతో ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. బస్సులో 47 మంది ప్రయాణికులు ఉండగా క్యాబిన్‌లో ఇద్దరు డ్రైవర్లు ఉండగా ఎవరికి ఏ విధమైన గాయాలు కాలేదని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

మంత్రి దుర్గేష్ చొరవతో రోడ్లకు మరమ్మతులు

నిడదవోలు, డిసెంబరు 30 (ఆంధ్ర జ్యోతి): నిడదవోలు నియోజకవర్గం మీదుగా వెళ్లే మార్టేరు ప్రక్కిలంక రహదారికి మరమ్మతులు చురుగ్గా సాగుతున్నాయి. 12.7 కిలో మీటర్ల పొడవైన రహదారిపై గుంతలు పూడ్చేందుకు 1.17కోట్ల రూపాయల నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్లు టెండరులో పాల్గొనక పోవడంతో స్థానిక ప్రజల విన్నపంతో మంత్రి దుర్గేష్ కాంట్రాక్టర్లతో మాట్లాడి తక్షణం మరమ్మతులు నిర్వహించేలా చర్యలు చేపట్టడంతో పనులు వేగవంతమయ్యాయి. దీంతో మంత్రి దుర్గేష్‌ను ప్రజలు అభినందిస్తున్నారు.

